బావిలోపడి తల్లి, ఇద్దరు బిడ్డల ఆత్మహత్య

విశాలాంధ్ర – సోమల : సోమల మండలం ఆవుల పల్లి పంచాయితీ పత్ర పల్లె లో తల్లి ఇద్దరు పిల్లలు బావిలో పడి ఆత్మహత్య చేసుకున్న విషాద సంఘటన చోటుచేసుకొంది. వివరాలు కి వెళితే సోమల మండలం ఆవుల పల్లి పం. కి చెందిన పత్రపల్లి క వాస్తవ్యులు కుమ్మ ర సుబ్రహ్మణ్యంకు ఇద్దరు కుమార్తెలు వరుసకు అన్న అయినటువంటి వెంకట రమణకు రాణిని పిల్లలు లేని కారణంగా ఆయన పెంచిపోషించినట్లు సమాచారం. ఆతర్వాత రాణిని రాయలపేటకు చెందిన దిలీప్ (29) అను అతనితో 6 సం.ల క్రితం వివాహం జరిగింది.వీరికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. వారిలో హిమశ్రీ ,జ్యోతి సంతానం కలిగినట్లు తెలిపారు. అనంతరం రాణి (26) రాయల పేట నుండి పత్రపల్లెలో గంగ జాతర నిమిత్తం ఇద్దరు కుమార్తెలుతో హిమశ్రీ (4) జ్యోతి (3) అమ్మగారి ఇంటికి రావడం జరిగింది. రాత్రి కుటుంబ సభ్యులతో సంతోషంగా గడిపిన రాణి ఆదివారం ఉదయం పొలం దగ్గరికి వెళ్లి వస్తానని చెప్పి తిరిగి ఇంటికి వచ్చి ఆహారం వండి పెట్టి మళ్ళీ పొలం పనులకు తిరిగిరాలేదని తండ్రి వెంకట రమణ తెలిపారు. అనంతరం గ్రామస్తులు సమాచారం మేరకు బావిలో పడి మృతి చెందినట్లు తెలియడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.కుటుంబ సభ్యులు పోలీసులు కు సమాచారం ఇవ్వడంతో వారు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం కొరకు పుంగనూరు వైద్యశాల కు తరలించారు. ఈ క్రమంలో ఆమె ప్రమాద వశాత్తు బావిలో పడి చనిపోయిందా ,లేక కుటుంబ కలహాలతో చనిపోయిందా అని పోలీసులు దర్యాప్తులో తెలియాల్సి ఉంది. సోమల ఎస్.ఐ.వెంకట నరసింహులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

విశాలాంధ్ర



తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

సోమవారం 1, జూలై 2024 8 పేజీలు

సచివాలయ ఉద్యోగుల ద్వారా ఇంటి వద్దకే పింఛన్: కలెక్టర్

జిల్లాలో 2,69,162 మందికి రూ.182.33 కోట్లు పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర–తిరుపతి: రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో ఎన్‌టిఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ లను జిల్లాలో పండుగ వాతావరణంలో పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ధ్యాన చంద్ర ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సామాజిక పెన్షన్ ల మొత్తాన్ని కేటగిరీల వారీగా పెంచి జూలై 1 న లబ్ధిదారుల ఇంటి వద్దకే పంపిణీ చేయలసినదిగా నిర్ణయించిందని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన సామాజిక భద్రత పెన్షన్ ల పెంపు హామీ అమలులో మొదటి కేటగిరి లోని వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళ తదితర వర్గాల వారికి పెన్షన్ లను రాష్ట్ర ప్రభుత్వం పెంచిందని ఇందులో 11 కేటగిరీలకు చెందిన వారి ఫించను సొమ్మును రూ.3 వేల నుండి రూ.4 వేలకు పెంచిన నేపథ్యంలో జూలై 1 వ తేదీన రూ.4 వేలతో పాటు ఏప్రిల్, మే మరియు జూన్ మాసాలకు సంబందించి పెరిగిన ఫించను సొమ్ము నెలకు రూ.1,000/- ల చొప్పున మూడు మాసాల అరియర్స్ కలుపుకుని మొత్తం రూ.7,000/-లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రెండవ కేటగిరీలోని పాక్షిక దివ్యాంగులకు రూ.3 వేల నుండి రూ.6 వేలకు, మూడో కేటగిరీలోని పూర్తి స్థాయి దివ్యాంగులకు రూ.5 వేల నుండి రూ.15 వేలకు మరియు నాలుగవ కేటగిరీలోని కిడ్నీ, తలసేమియా వంటి దీరకాలిక వ్యాధులతో బాధపడేవారికి రూ.5 వేల నుండి 10 వేలకు పెంచిన ఫించను సొమ్ము పంపిణీ ఉంటుందన్నారు.జిల్లాలో మొత్తం 2,69,162 మందికి రూ.182.33 కోట్లు ఎన్టీఆర్ భరోసా – సామాజిక భద్రత పెన్షన్ ల కింద జూలై 1న పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.జూలై 1 న ఉదయం 6.00 గంటల నుండి గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగులతో ఫించనుదార్ల ఇంటి వద్దే ఫించను సొమ్మును పంపిణీ చేస్తామని, అవసరం మేరకు ఇతర శాఖ ఉద్యోగులను వినియోగించడం జరుగుతుందని, ఒక్కొక్క ఉద్యోగి ద్వారా 50 గృహాల చొప్పున ఫించన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. సాధ్యమైనంత మేర ఒకే రోజు ఈ ఫించన్ల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేయడం జరుగుతుందని, అనివార్య కారణాల వల్ల ఇంకా ఎవరన్నా మిగిలిపోయి ఉంటే రెండో రోజు కూడా ఈ పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

జిల్లాలో 2,71,696 మందికి పింఛన్‌ల పంపిణీకి చర్యలు

సచివాలయ ఉద్యోగుల ద్వారా ఇంటి వద్దకే పంపిణీ చేరుస్తాం: జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర –చిత్తూరు: రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయంతో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ లను జిల్లాలో పండుగ వాతావరణంలో పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సామాజిక పెన్షన్ ల మొత్తాన్ని వర్గాల వారీగా పెంచి జూలై 1 న లబ్ధిదారుల ఇంటి వద్దకే పంపిణీ చేయలసినదిగా నిర్ణయించిందని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన సామాజిక భద్రత పెన్షన్ ల పెంపు హామీ అమలులో మొదటి కేటగిరి లోని వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళ తదితర వర్గాల వారికి పెన్షన్ లను రాష్ట్ర ప్రభుత్వం పెంచిందని ఇందులో 11 కేటగిరీలకు చెందిన వారి ఫించను సొమ్మును రూ.3 వేల నుండి రూ.4 వేలకు పెంచిన నేపథ్యంలో జూలై 1 వ తేదీన రూ.4 వేలతో పాటు ఏప్రిల్, మే జూన్ మాసాలకు సంబందించి పెరిగిన ఫించను సొమ్ము నెలకు రూ.1,000– ల చొప్పున మూడు మాసాల అరియర్స్ కలుపుకుని మొత్తం రూ.7,000–లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రెండవ కేటగిరీలోని పాక్షిక దివ్యాంగులకు రూ.3 వేల నుండి రూ.6 వేలకు, మూడో కేటగిరీలోని పూర్తి స్థాయి దివ్యాంగులకు రూ.5 వేల నుండి రూ.15 వేలకు , వృద్ధాప్య పెన్షన్ కింద 1,45,035 మందికి రూ.101.52 కోట్లునేతన్న పెన్షన్ కింద 2,572 మందికి రూ.1.80 కోట్లు,వితంతు పెన్షన్ కింద 59,993 మందికి రూ.42 కోట్లు,వికలాంగుల పెన్షన్ కింద 35,803 మందికి రూ.21.48 కోట్లుఅభయహస్తం కింద 11,311 మందికి రూ.56.56 లక్షలుకల్లు గీత కార్మికులు 561 మందికి రూ.39 లక్షలుహిజ్రాలు 32 మందికి రూ.2.24 లక్షలు,ఒంటరి మహిళల పెన్షన్ కింద 5,761 మందికి రూ.4.03 కోట్లుమత్స్యకారులు 249 మందికి రూ.17.43 లక్షలు,డప్పు కళాకారులు 6,290 మందికి రూ.4.40 కోట్లు,చర్మకారులు 796 మందికి రూ.55.72 లక్షలు, కళాకారుల పెన్షన్ కింద 70 మందికి రూ.4.90 లక్షలు, సైనిక్ వెల్ఫేర్ పెన్షన్ కింద 61 మందికి రూ.3.05 లక్షలు, డి ఎం హెచ్ ఓ కింద 2,740 మందికి రూ.3.57 కోట్లు సి కె డి యు ప్రైవేట్ కింద 254 మందికి రూ.25.40 లక్షలుసి కె డి యు ప్రభుత్వం కింద 168 మందికి రూ.16.80 లక్షలు అందించడం జరుగుతుందన్నారు. ఒక్కొక్క ఉద్యోగి ద్వారా 50 గృహాల చొప్పున ఫించన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. సాధ్యమైనంత మేర ఒకే రోజు ఈ ఫించన్ల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేయడం జరుగుతుందని, అనివార్య కారణాల వల్ల ఇంకా ఎవరన్నా మిగిలిపోయి ఉంటే రెండో రోజు కూడా ఈ పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

పేదలకు వరం పెద్దాస్పత్రి

-కార్పోరేట్ స్థాయిలో వసతులు - ఉచిత డయాలిసిస్, ఆరోగ్యశ్రీ సేవలు
-త్వరలో 150 పడకల సామర్థ్యం - ఏ-గ్రేడ్ కు చేరిన సేవల నాణ్యత

(విశాలాంధ్ర–శ్రీకాళహస్తి)

తిరుపతి జిల్లాలోని తూర్పు మండలాల పేద ప్రజానీకానికి శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రి ఒక వరంగా ఉంటోంది. దినదినాభివృద్ధి చెందుతూ మెరుగైన వైద్యం అందిస్తోంది. కార్పోరేట్ ఆసుపత్రులకు ఏమాత్రం తీసిపోకుండా రోగులకు ఉన్నత వైద్యంతో పాటు మానసిక ధైర్యాన్ని కల్పిస్తోంది. బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కృషితో మొదట వంద పడకలతో ప్రారంభమైన ఈ ఆస్పత్రి సేవలు... త్వరలో 150 పడకలకు చేరుకోనున్నాయి. ఆ మేరకు ఆస్ప త్రిలో అభివృద్ధి విస్తరణ పనులు వేగం పుంజుకున్నాయి. దాదాపు 90 శాతం మేర పూర్తి కావచ్చాయి. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి నేతృత్వంలో ఆసుపత్రికవసరమైన మౌళిక వసతులు సమకూర్చుకునే దిశగా అడుగులు పడుతున్నాయి. అదేవిధంగా ఏరియా ఆస్పత్రికి అనుబంధంగా ఇప్పటికే ఉచిత డయాలసిస్ కేంద్రం, ఆధునాతన వైద్య పరికరాలు, సీసీ కెమేరాలతో నిఘా వంటి ఏర్పాట్లు ఆస్పత్రి అభివృద్ధిని సూచిస్తున్నాయి. ఆస్పత్రిలో ఉన్న మౌలిక వసతులు, నాణ్యమైన సేవల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఏ-గ్రేడ్ గుర్తింపును తెచ్చుకుంది. ఇటీవల ఆసుపత్రికి పూర్తిస్థాయిలో ఓ రేడియాలజిస్టును ఏర్పాటు చేయడంతో అన్ని రకాల జనరల్ స్కానింగ్ లు పైసా ఖర్చు లేకుండా జరిగిపోతుండటం గమనార్హం. మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి మానసపుత్రికగా 1996 జూలై 7వ తేదీన పురుడుపోసుకున్న ఏరియా ఆసుపత్రి ఈ జూలై 7 నాటికి 28 వసంతాలు పూర్తి చేసుకోనుంది. ఇప్పటికే సిల్వర్ జూబ్లీ వేడుకలను చేసుకున్న పేదల ఆస్పత్రి పెద్దాస్పత్రి గురించి డాక్టర్స్ డే సందర్భంగా కొన్ని విశేషాలు...

1996లో అంకురార్పణ...

తూర్పు మండలాలైన శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, కేవీబీపురం, సత్యవేడు, బుచ్చినాయుడుకండ్రిగ, వరదయ్యపాళెం మండలాలతో పాటు అప్పటి నెల్లూరు జిల్లా పరిధిలోని పెళ్లకూరు, నాయుడుపేట, సూళ్లూరుపేట తదితర మండలాలు, గ్రామాల పేదలకు మెరుగైన వైద్య సేవలందించాలన్న గొప్ప ఆశయంతో ఆనాటి ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు శ్రీకాళహస్తి పట్టణంలోని అయ్యలనాడు చెరువులో 1996 జూలై 7వ తేదీ 100 పడకల ఆసుపత్రి నిర్మాణంకు శంకుస్థాపన చేసిన సంగతి తెలిసిందే. రూ.3,87కోట్లు నిధులతో వందపడకల ఆసుపత్రిని నిర్మించారు. అప్పట్లో మంత్రిగా ఉన్న బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ఆసుపత్రి నిర్మాణానికి కృషి చేశారు. ప్రస్తుతం బొజ్జల కుమారుడు వెంకట సుధీర్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నా రు. 200 పడకల చేస్తానన్న ఆయన తండ్రి కలను సాకారం చేసేందుకు ప్రయత్నిస్తారో ..! లేదో..! చూడాలి మరి.

90 శాతం మేర విస్తరణ పనులు పూర్తి

రోగుల తాకిడి దృష్ట్యా పెద్దాస్పత్రి సామర్థ్యం పెంచేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రస్తుతం రూ.12 కోట్ల వ్యయంతో ఆసుపత్రి విస్తరీకరణ పనులు జరుగుతున్నాయి. ఇప్పటికే 90. శాతం పనులు పూర్తయ్యాయి. రెండవ అంతస్థులో అధునాతన సౌకర్యాలు కల్గిన మూడు ఆపరేషన్ థియేటర్లు... వాటికి అనుబంధంగా 4 పోస్ట్ సర్జరీ వార్డులు, ఒక అడ్మిన్ బ్లాక్, 6 ప్రత్యేక గదులను సిద్ధం చేసి వాడుకలోకి తీసుకొచ్చారు. అదేవిధంగా పాత గదులను తొలగించి వాటి స్థానంలో విశాలమైన ఫార్మసీ స్టాక్ పాయింట్ ను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా గ్రౌండ్ ఫ్లోర్ లో శిథిలావస్థలో ఉన్న ప్రత్యేక గదులను తొలగించి అధునాతన వసతులతో కూడిన ల్యాబ్ లను నిర్మించారు. అదేవిధంగా పీడియాట్రిక్, లేబర్ వార్డులను ఆధునీకరించి ఐసీయూ సామర్థ్యం కల్పించారు. డయేరియా రోగులకు కోసం ప్రత్యేకంగా ఐడీఏహెచ్ వార్డును ఆధునీకరించారు. మూడో అంతస్థు పనులు కూడా పూర్తయితే త్వరలో 150 పడకల సామర్థ్యంతో ఆసుపత్రి రోగులకు సేవలందించనుంది.

వినియోగంలోకి అధునాతన పరికరాలు

ఏరియా ఆసుపత్రికి వచ్చే రోగులు రక్త పరీక్షలు, స్కానింగ్, ఎక్స్–రే కోసం ప్రైవేటు ల్యాబ్ లకు వెళ్లే దుస్థితి లేకుండా ఆసుపత్రిలో అధునాతన పరికరాలను అందుబాటులో ఉంచారు. పూర్తి స్థాయిలో రక్త పరీక్షలు నిర్వహించే బ్లడ్ సెల్ కౌంటర్ మెషీన్ ను రూ.5 లక్షల వ్యయంతో కొనుగోలు చేశారు. అదేవిధంగా

తిరుపతి సమీపంలోని పేరూరు వద్ద టిటిడి ఆధ్వర్యంలో వకుళమాత ఆలయ వార్షికోత్సవ ఆదివారం ఘనంగా జరిగింది. వార్షికోత్సవ దృశ్యాలు

బోయకొండపై తరగని భక్తుల రద్దీ



విశాలాంధ్ర–చౌడేపల్లి: శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయం ఆదివారం భక్తజనసంద్రమైంది రాష్ట్రం తో పాటు కర్ణాటక తమిళనాడు ల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.
ఉదయాన్నే వేద పండితులు అర్చకుల ఆధ్వర్యంలో గంగమ్మకు విశేషాభిషేకము అలంకరణ గావించారు సాయంత్రం వరకు క్యూ లైన్ లన్నీ భక్తులతో కిటకిటలాడాయి. ఆలయ ఈవో చంద్రమౌళి అధికార సిబ్బంది భక్తులకు సేవలు అందించారు.

ముఖ్యమంత్రి చంద్రబాబుకు కాశీ విశ్వనాధుని ప్రసాదాలు అందించిన కన్నావరం హరిబాబు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం మంగళగిరిలో తెలుగుదేశం నేత గాండ్ల, తెలికుల బిసి సాధికార సమితి రాష్ట్ర సభ్యులు కన్నావరం హరిబాబు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడి ని మర్యాద పూర్వకముగా కలిసి కాశీ విశ్వనాధుని ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గాండ్ల,తెలికుల సాధికార సమితి ద్వారా వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు అన్నపూర్ణాదేవి సమేత కాశీ విశ్వనాధుని ప్రసాదాలు గంగా జలాన్ని అందించారు. బిసిలపై ఉన్న నమ్మకం బిసిలకు తెలుగుదేశం పార్టీలో సముచిత స్థానం కల్పించిన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడుకి, మంత్రివర్యులు నారా లోకేష్ బాబు కి బిసిలందరూ తెలుగుదేశం పార్టీకి రుణపడి ఉంటామని కన్నావరం హరిబాబు పత్రికా ముఖంగా తెలిపారు.

సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల సంస్థ ఉమ్మడి జిల్లాల సమన్వయకర్త

జయ భారతి సేవలు ఎనలేనివి : కలెక్టర్

విశాలాంధ్ర–తిరుపతి: సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల సంస్థ ఉమ్మడి జిల్లాల సమన్వయకర్త జయ భారతి సేవలు ఎనలేనివి అని జిల్లా కలెక్టర్ ధ్యాన చంద్ర కొనియాడారు. ఆదివారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల ఉమ్మడి జిల్లాల సమన్వయకర్త పదవీ విరమణ కార్యక్రమం జరిగింది.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల సంస్థ ఉమ్మడి జిల్లాల సమన్వయకర్త జయభారతి సేవలు ఎనలేవని తెలిపారు. పదవీ రమణ అనేది ప్రతి ఒక్క ఉద్యోగికి సాధారణం అన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలో సుదీర్ఘ%శీ%గా 34 సంవత్సరాలు సేవలందించారని తెలిపారు. నేడు పదవీ విరమణ పొందుతున్న డి సి ఓ వారి జీవితాన్ని ఎటువంటి ఒడిదుడుకులు లేకుండా గడపాలని ఆ దేవుడు వారికి ఆయురారోగ్యాలు అందించాలని కోరుకుంటున్నాను అని తెలిపారు.
డి సి ఓ కుమారుడు మరియు ప్రస్తుత అన్నమయ్య జిల్లా కలెక్టర్ అయిన అభిషిక్త్ కిషోర్ మాట్లాడుతూ.. మా అమ్మ విజయవంతంగా తన పదవీ కాలాన్ని పూర్తిచేసుకుని ఈరోజు పదవి విరమణ పొందుతున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. నేను ఈరోజు ఉన్నత స్థాయిలో అన్నమయ్య జిల్లా కలెక్టర్ గా ఉన్నానంటే దానికి మా అమ్మే కారణమని తెలిపారు. నేను చిన్నప్పుడు నుంచి పుట్టి పెరిగింది గురుకుల పాఠశాలలోనే అన్నారు. నాకు చదువు నేర్పించిన ఉపాధ్యాయులు ఇక్కడే ఉన్నారని, వారి సమక్షంలో ఈరోజు అమ్మ పదవీ విరమణ పొందుతున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి దయవల్ల ఈ ప్రభుత్వంలో కలెక్టర్ గా పనిచేస్తూ, అమ్మ కూడా ఇదే ప్రభుత్వంలో పని చేస్తూ ఈ పదవీ విరమణ కార్యక్రమానికి హాజరవ్వడం సంతోషంగా ఉందన్నారు. విజయం ఎలా పొందాలి, ఎలా సాధించాలి అనేది మా అమ్మని చూసే నేర్చుకున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తిరుపతి మరియు చిత్తూరు జిల్లాల ప్రధాన ఉపాధ్యాయులు, బోధన మరియు బోధనేతర సిబ్బంది డి సి ఓ సేవలను అభినందించారు.

పూర్వ విద్యార్థుల కలయిక

విశాలాంధ్ర–గంగాధరనెల్లూరు: మండలంలోని తూగుండ్రం ఉన్న త పాఠశాలలో ఆదివారం నాడు 2001– 2002 సంవత్సరం పదవ తరగతి బ్యాచ్ కు సంబంధించిన విద్యార్థులు 22 సంవత్సరాల తర్వాత కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఒకరి యోగక్షేమములు మరొకరు అడిగి తెలుసుకున్నారు .తరువాత ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఇక్కడ చదువుకొని వృత్తి రీత్యా ఎక్కడెక్కడో స్థిరపడి ఒకరికి ఒకరు సంబంధాలు లేకుండా ఉండవచ్చునని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా వారి స్నేహ సంబంధాలు తిరిగి బలపడతాయని అన్నారు. అదేవిధంగా మా దగ్గర చదువుకున్న విద్యార్థులు ఇలా ఉన్నత స్థాయిలో ఉండడం చూస్తుంటే మాకు చాలా ఆనందంగా ఉందని, మేము నేర్పిన విద్యకు పరిపూర్ణత లభించిందని వారన్నారు. తర్వాత విద్యార్థులు వాళ్ల గురువులను సన్మానించి వారి ఆశీస్సులు తీసుకున్నారు. తూగుండ్రం జడ్పీ హైస్కూల్ కు 20000 రూపాయలు విలువ చేసే బీరువా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అప్పటి ప్రధానో ఉపాధ్యాయులు భక్తవత్సల రెడ్డి, ఉపాధ్యాయులు ,కృష్ణం పిల్లై , సాంబశివరావు, కరుణాకరన్, రమేష్, జగదీష్, యుగంధర్, పద్మనాభం, నాద ముని, సావిత్రి, పురుషోత్తం, తో పాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాల మంజూరు కోసం ఫీల్డ్ అసిస్టెంట్లు ఎదురుచూపు

విశాలాంధ్ర– సత్యవేడు: గతంలో పెండింగ్ పడ్డ వేతనాలు మంజూరు కోసం ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు పలువురు ఎదురుచూస్తున్నారు.ఉపాధి హామీ పనుల ప్రగతిలో జిల్లా స్థాయిలోనే సత్యవేడు మండలం ప్రథమ స్థానంలో నిలిచినట్టు స్థానిక ఉపాధి అధికారులు పేర్కొంటున్నారు. అయితే ఉపాధి హామీ పథకంలో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు పలువురికి అందాల్సిన వేతనాలు పెండింగ్ పడుతున్నాయి. ఇందులో భాగంగా మండలంలో ఏడుగురు ఫీల్డ్ అసిస్టెంట్లకు సంబంధించి 4,25,750 రూపాయలు పెండింగ్ వేతనాలు మంజూరు కావాల్సి ఉన్నట్టు బాధిత ఫీల్డ్ అసిస్టెంట్లు పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో బాధిత ఫీల్డ్ అసిస్టెంట్లకు సంబంధించి శేఖర్ కు 44,000, సుభాషినికి 68250 రూపాయలు, దిలీప్ కుమార్కు 9750, పురుషోత్తంకు 40500, రంజిత్కు 68250,మునిశేఖరకు 136,500,సురేష్కు 58,500 రూపాయల సంబంధించిన వేతనాలు పెండింగ్లో పడింది.ఇది 2020 నుంచి 2021 సంవత్సరానికి సంబంధించిన వేతనాలు మంజూరు కాలేదు.ఒక్కొక్కరికి మూడు నుంచి 16 నెలలపాటు వేతనాలు అందాల్సి ఉంది.అయితే పెండింగ్ వేతనాలు మంజూరు కోసం బాధిత ఫీల్డ్ అసిస్టెంట్లు పలుమార్లు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకపోయింది.స్వయాన సంబంధిత ప్రాజెక్ట్ డైరెక్టర్ దృష్టి కూడా సమస్యను విన్నవించుకున్న చూస్తాం చేస్తాం అన్నారే తప్ప పెండింగ్ వేతనాలు ఇప్పటివరకు కూడా మంజూరు కాలేదని బాధితులు ఆందోళన చెందారు.పెండింగ్ వేతనాలు మంజూరు కోసం ఫీల్డ్ ఫీల్డ్ అసిస్టెంట్లు గత రెండు సంవత్సరాలుగా విన్నవిస్తున్న ఫలితం లేకపోయింది.పైగా పెండింగ్ వేతనాలు మంజూరు కాకపోవడంతో బతుకు జీవనం దుర్భరంగా మారుతుంది.అయితే పెండింగ్ వేతనాలు మంజూరుపై జిల్లా అధికారులు నిర్లక్ష్యం వహించడం విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి.వేతనాలు పెండింగ్లో పడి రెండేళ్లు పూర్తయిన ఇంతవరకు క్లియర్ చేయకపోవడం విమర్శలకు దారి తీస్తోంది.ఉపాధి హామీ పనుల్లో ఫీల్డ్ అసిస్టెంట్లకు టార్గెట్ విధిస్తున్న అధికారులు వారికి అందాల్సిన వేతనాలు మంజూరు విషయంలో శ్రద్ధ వహించకపోవడం శోచనీయమే. అయితే సాంకేతిక కారణాల వల్లే పెండింగ్ వేతనాలు మంజూరు కాలేదంటూ జిల్లా అధికారులు కుంటి సాకు చెబుతున్నారు తప్ప చిత్తశుద్ధి లోపించడం విమర్శలకు దారితీస్తోంది.పెండింగ్ వేతనాలు మంజూరు అంశంపై బాధిత ఫీల్డ్ అసిస్టెంట్లు స్థానిక ఎంపీడీవోకు వినతి పత్రం సమర్పించనున్నారు. పెండింగ్ వేతనాలు మంజూరు విషయంపై సంబంధిత ఉపాధి ఏపీవో కిష్టయ్యను వివరణ కోరగా ఫీల్డ్ అసిస్టెంట్ పలువురికి పెండింగ్లో పడ్డ వేతనాలు ఇప్పటివరకు మంజూరు కాకపోవడం వాస్తవమే అన్నారు.ఇప్పటికైనా దీనిపై జిల్లా అధికారులు స్పందించి పెండింగ్లో పడ్డ వేతనాల మంజూరుకు తగిన చర్యలు తీసుకొని బాధిత ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదుకోవాల్సి ఉంది.

పేదలకు వరం పెద్దాస్పత్రి

(మొదటి పేజి తరువాయి) రూ.2 లక్షల వ్యయంతో బయోమెడికల్ అనలైజర్ యంత్రాలను అందుబాటులోకి తెచ్చారు. అంతేకాకుండా 150 ఎంఏ సామర్థ్యం కలిగిన అధునాతన ఎక్స్–రే యంత్రాన్ని కూడా అందుబాటులో ఉంచారు. అన్ని రకాల జనరల్ స్కానింగ్ ల కోసం మూడు స్కానింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఓపీ వార్డు వద్ద అల్ట్రాసౌండ్ స్కానింగ్ కేంద్రాన్ని... లేబర్ వార్డు, ఆపరేషన్ థియేటర్ వద్ద కూడా మరో రెండు స్కానింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి రోగులకు ఎప్పటికప్పుడు అత్యవసర స్కానింగ్ తీసుకునే వెసులు బాటును తీసుకురావడం గమనార్హం. గర్భవతులకు అవసరమైన టిఫా స్కానింగ్ కోసం అవసరమైన హై రీసొల్యూషన్ సామర్థ్యం కలిగిన స్కానింగ్ మెషీన్ కోసం ప్రతిపాదనలు పంపారు. ఇవి కాకుండా అత్యవసర ఆక్సిజన్ సేవలం కోసం జనరల్, లిక్విడ్ మెడికల్ ఆక్సిజన్ ప్లాంట్లను కూడా ఏర్పాటు చేయడం గమనార్హం.

అన్నివేళలా వైద్యం...

ఏరియా ఆస్పత్రిలో ఓపీ సమయంలోనే కాకుండా క్యాజువాలిటీ ద్వారా కూడా అత్యవసర వైద్యం అందుతోంది. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలకు గురైన వారు, ఎమ్మెల్సీ కేసులు, ప్రసవాలు, ఇతరత్రా అత్యవసర కేసులను చూసేందుకు ఒక డాక్టర్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటున్నారు. ఆస్పత్రి స్థాపించిన 28 యేళ్లుగా ఆసుపత్రిలో పేద రోగులకు 24 గంటలు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతోంది. మొత్తం 90 మంది వైద్య, వైద్యేతర సిబ్బంది రోగులకు 24 గంటలు వైద్య సేవలందిస్తున్నారు. 17 మంది డాక్టర్లు(పీజీ డాక్టర్లతో కలిపి), ఒక రేడియాలజిస్టు, ఒక నర్సింగ్ సూపరింటెండెంట్, ఇద్దరు హెడ్ నర్సులు, 24 మంది స్టాఫ్ నర్సులు, ఇద్దరు ఎక్స్ రే టెక్నీషియన్స్, అనునిత్యం రోగులకు వైద్య సేవలు చేస్తున్నారు. అదేవిధం గా 17 మంది పారిశుద్ధ్యం విభాగంలో, 6 మంది సెక్యూరిటీ విభాగంలో, 7 మంది ఇతరత్రా పనుల విభాగంలో ఆస్పత్రికి నిరంతర సేవలందించడం విశేషం. అయితే ఇంతపెద్ద పెద్దాస్పత్రికి సీనియర్ పీడియాట్రీషియన్, మెడికల్ ఫిజీషియన్ పోస్టులు ఖాళీగా ఉండటం వేధిస్తున్న సమస్య. ప్రభుత్వం ఈ రెండు పోస్టు లను వెంటనే భర్తీ చేయాల్సిన అవసరం చాలా ఉంది.

ఆస్పత్రిలోనే సాధారణ సర్జరీలు...

గత కొంత కాలంగా ఆసుపత్రిలో ప్రసవాలు, సర్జరీలు సంఖ్య పెరిగింది. నెలలో 130 నుంచి 150 వరకు ప్రసవాలు చేస్తున్నారు. 10 నుంచి 15 సిజేరియన్ ఆపరేషన్లు చేస్తున్నారు. అదేవిధంగా 80 నుంచి 90 కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేస్తున్నారు. కొవిడ్ పరిస్థితుల దృష్ట్యా గత రెండేళ్లుగా ఆపరేషన్ల సంఖ్య తగ్గినా మళ్లీ పుంజుకున్నాయి. సివిల్ సర్జన్లు, స్పెషలిస్టు డాక్టర్ల పర్యవేక్షణలో కొన్ని జనరల్ సర్జీరీలు సైతం చేస్తున్నారు. ఆర్థోబెటిక్, జనరల్ సర్జరీలు, అపెండిక్స్, హైడ్రోసిల్, హెర్నియా, పీడియాట్రిక్, గైనిక్, ఈఎన్ టీ లాంటి ఆపరేషన్లు ప్రధాన మైనవి. అదనంగా మరో గైనకాలజిస్టు పోస్టును భర్తీ చేస్తే కాన్పులు, సిజేరియన్ ఆపరేషన్ల సంఖ్య పెరిగే అవకాశం ఉంటుంది. తిరుపతికి రెఫర్ చేసే కేసుల సంఖ్య కూడా తగ్గుముఖం పడుతుంది.

ఉచిత డయాలసిస్, ఆరోగ్యశ్రీ సేవలు

తూర్పు మండలాల పరిధిలోని కిడ్నీ రోగుల శ్రేయస్సుకోసం ఆసుపత్రికి అనుబంధంగా ఉచిత డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేశారు. డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ ఎంతో కృషి చేసిన సంగతి తెలిసిందే. నెఫ్రోలసిస్ సంస్థ ఆధ్వర్యంలో మొత్తం 13 యంత్రాలతో కేంద్రం నడుస్తోం ది. నెలకు సుమారు 90 మంది కిడ్నీ వ్యాధి గ్రస్తులు సెషన్ల వారీగా డయాలసిస్ చికిత్స చేసుకుంటున్నారు. వీరికి కేంద్ర ప్రభుత్వం ఒక్కో రోగికి సెషన్కు రూ.930 చెల్లిస్తోంది. ఎన్ హెచ్ ఆర్ ఎం నిధుల కింద కేంద్రం ఈ ఖర్చులను భరిస్తోంది. అంతేకాకుండా ఆరోగ్యశ్రీ పరిధిలో కూడా పలు రకాల ఆపరేషన్లను ఉచితంగా చేస్తుండటం గమనార్హం.

జనసేన పార్టీ బలోపేతమే ధ్యేయం

ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు

విశాలాంధ్ర–బి.కొత్తకోట: ఉమ్మడి చిత్తూరు జిల్లాలో జనసేన పార్టీ బలోపేతమే నా ధ్యేయమని తిరుపతి ఉమ్మడి జనసేన ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు అన్నారు ఆయన ఆదివారం తంబళ్లపల్లి నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మన నాయకుడు పవన్ కళ్యాణ్ ఆదేశాలతో పార్టీ బలోపేతం కార్యకర్తలు సమయం చేస్తూ పార్టీకి బలోపేతానికి కృషి చేస్తా అన్నారు ప్రతి కార్యకర్త కు న్యాయం చేస్తామని ఎవరు అధైర్య పడద్దని ఆయన అన్నారు ఈ సందర్భంగా జనసేన కార్యకర్తలు నాయకులు పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకువెళ్లగా సమస్యలన్నీ పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చింతల కిరణ్ కుమార్ షాకీర్ తదితరులు పాల్గొన్నారు

నేటి నుండి పింఛన్లు పంపిణి -ఎమ్మెల్యే కిషోర్

విశాలాంధ్ర– పీలేరు : నేటి ఉదయం వేకువజామున 6 గంటలనుంచి టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అవ్వతాతలకు, ఇచ్చే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు 7,000 రూపాయలు సచివాలయ ఉద్యోగులు, అధికారులు ఇంటివద్దే ఇవ్వాలని పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషన్ కుమార్ రెడ్డి తెలిపారు. పండుగ వాతావరణం నడుమ సూపర్ సిక్స్ పథకాలలో తొలి మన అవ్వతాతలకు 7,000 పెన్షన్ పంపిణి చేయడం జరుగుతుందని అన్నారు.ఇది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చరిత్రలో నిలిచిపోతారని పేర్కొన్నారు.

డిపోకు పూర్వ వైభవం తీసుకురావాలి
తరలిపోయిన సర్వీసులు తిరిగి తెచ్చుకుందాం
ఆర్టీసీ అధికారుల సమావేశంలో ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి

విశాలాంధ్ర-పలమనేరు: పలమనేరు ఆర్టీసీ డిపోకు పూర్వ వైభవం తీసుకురావాలని పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ఆదివారం పలమనేరు ఆర్టీసీ డిపో మేనేజర్ స్వామి తో పాటు అధికారులతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన డిపో పరిధిలో నడుస్తున్న సర్వీస్ వివరాలను పూర్తిగా అడిగి తెలుసుకున్నారు. ఏపి సర్వీస్ లు రద్దు చేశారు. ఎన్ని సర్వీసులు అవసరముందని ఆరా తీశారు. ఎక్స్ప్రెస్ సర్వీస్ లను పెంచాలని ఇక్కడి నుంచి తరలించిన సర్వీస్ లను తిరిగి తెప్పించుకొనేలా వెంటనే అధికారులు చొరవ చూపాలన్నారు. జిల్లాకే తలమానికంగా నిలిచిన పలమనేరు డిపో నిర్వీర్యం కావడం పై ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. మంచి ఆదాయం ఉన్న ఇక్కడి డిపో నుంచి అధికంగా సర్వీసులు ఇతర నియోజకవర్గలకు తరలించడానికి గల కారణాలను తెలుసుకున్నారు. కుప్పం నుంచి పలమనేరుకు వచ్చిన సర్వీసులు అక్కడికే రిటర్న్ అయ్యాయని అయితే పుంగనూరుకు తరలించిన ఇక్కడి సర్వీసులు తిరిగి రాలేదని అధికారులు ఆయనకు వివరించారు. మరోవైపు ఆటోల కారణంగా ఆదాయానికి గండి పడ్డం కూడా పలు సర్వీసులు నిలిపివేయడానికి కారణం అని పేర్కొన్నారు. ఏదేమైనా పలమనేరు ఆర్టీసీ డిపోకు పూర్వవైభవాన్ని తీసుకొచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని అయితే అధికారుల పరంగా తీసుకోవాల్సిన చర్యలను వెంటనే చేపట్టాలని సూచించారు.

చెట్టుకు ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర-పెద్దపంజాణి: మండలంలోని చలమంగళం- బద్రాచలం మార్గమధ్యలో కొండిన్యనదివరివామక ప్రాంతంలో ఓ వ్యక్తి చెట్టుకు ఉరివేసుకుని మృతిచెందిన సంఘటన ఆదివారం వెలుగుచూసింది పోలీసుల కథనంమేరకు వివరాలిలా.. చౌడేపల్లి మండలం కోటూరు గ్రామానికి చెందిన ఎస్ ఇమ్రాన్ (29)కి పెద్దపంజాణి మండలం బద్రాచలం గ్రామానికి చెందిన షబానతో గతంలో పెద్దలు వివాహం జరిపించారు. వీరికి ముగ్గురు పిల్లలు సంతానం. ఇమ్రాన్ కూలీపనులు చేసుకుని కుటుంబాన్ని పోషించేవాడు. ఈ నేపథ్యంలో మద్యానికి అలవాటుపడిని ఇమ్రాన్ కుటుంబంలో కలహాలు తరచూ జరిగేవి. భార్యభర్తల మధ్య మర్షనలు సైతం చోటుచేసుకునేవి. ఈ నేపథ్యంలో జీవితంపై విరక్తిచెందిన ఇమ్రాన్ శనివారం సాయంత్రం ఇంటినుండి -బయటికి వచ్చేసాడు. రాత్రి ఇంటికి వెళ్ళకపోగా కుటుంబీకులు చుట్టుపక్కల గాలించినా ఫలితంలేకపోయింది అయితే ఆదివారం ఉదయం కౌండిన్య నదీప్రాంతంలో ఇమ్రాన్ ఉరివేసుకుని -మృతిచెంది ఉండడాన్ని స్తానికులు గుర్తించి పేలీసులకు సమాచారం అందించారు మృతదేహాన్ని పంచ నామా నిమిత్తం పలమనేరు ప్రభుత్వఆసుపత్రికి తరలించారు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు

గాలి భాను ప్రకాష్ గెలుపు కారణంగా వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: పుత్తూరు పట్టణంలో వయా వృద్ధాశ్రమం లోఉన్న పేదవాళ్లకు పుత్తూరు యాదవ్ సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో వి వెంకట్రామయ్య యాదవ్ డిఎన్ వెంకటేష్ యాదవ్, సోమశేఖర్ యాదవ్, యం ఈశ్వర్ యాదవ్, లక్ష్మీపతి యాదవ్, మునస్వామి యాదవ్, గోవిందరాజులు యాదవ్, రమణ తదితరులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్‌లు రికవరీ

విశాలాంధ్ర -చిత్తూరు : జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో చోరీకి గురైన 200 సెల్ ఫోన్లను రికవరీ చేసినట్లు చిత్తూరు ఎస్పీ మణికంఠ చందోల్ తెలిపారు. చాట్ బాట్ టెక్నాలజీ ద్వారా చోరీకి గురైన సెల్ ఫోన్ లను రికవరీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా సుమారు 1700 సెల్ ఫోన్లను రికవరీ చేశామని పేర్కొన్నారు. తమిళనాడు కర్ణాటక మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుంచి కూడా ఫోన్ లను చాట్ బాట్ టెక్నాలజీ ద్వారా రికవరీ చేసినట్లు ఎస్పీ వివరించారు. రికవరీ చేసిన ఫోన్లను బాధితులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు.

పింఛన్ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలి
సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: జూలై 1వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో విజయవంతం చేయాలని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తెలిపారు.నారాయణవనం మండలం హరి ఫంక్షన్ హాల్ లో శనివారం సాయంత్రం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు 3000 ఉన్న పెన్షన్ ని న 4 వేలుగా పెంచి ,దాంతోపాటు ఏప్రిల్, మే, జూన్ నెలలకు కలిపి మొత్తం 7000 రూపాయలను అర్హులైన పెన్షన్ దారులు అందరికీ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అలాగే వికలాంగులకు క్యాన్సర్ రోగులకు డయాలసిస్ రోగులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన ఇచ్చిన హామీ మేరకు వారికి కూడా పెంచిన పెన్షన్ నగలను అందించడం జరుగుతుందన్నారు. జూలై 1న సోమవారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ కార్యక్రమాన్ని సచివాలయం ఉద్యోగుల ద్వారా ఆయా పంచాయతీలకు చెందిన నాయకులు కార్యకర్తలు బూత్ కమిటీ సభ్యులు అందరూ పాల్గొని పెన్షన్ ను పంపిణీ చేయాలన్నారు నారా చంద్రబాబునాయుడు ఈ కార్యక్రమాన్ని జూలై 1వ తేదీన తాడేపల్లి మండలంలోని గ్రామంలో ఉదయం ఆరు గంటలకే సీఎం చంద్రబాబు నాయుడు ఆయన చేతుల మీదుగా అందించ నున్నారు. కావున సత్యవేడు నియోజకవర్గం లోని 183 పంచాయితీలకు చెందిన అధికారులు ,ప్రజాప్రతినిధులు అందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీనాయకులు కొండూరు బాలరాజు మాజీ ఎంపీపీ ఏపీ. భక్తవత్సలం నారాయణవనం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎన్ భాస్కరన్ తదితరులు పాల్గొన్నారు.

టిటిడి హెల్త్ విభాగంలో పనిచేస్తున్న
కార్మికులను కొనసాగించాలి
ఎస్ వి ఆర్ట్స్ కాలేజ్ వద్ద సిఐటియు ధర్నా

విశాలాంధ్ర-తిరుపతి: టీటీడీ హెల్త్ విభాగం ద్వారా టిటిడి విద్యాసంస్థల్లో, తిరుచానూరు, గోవిందరాజు స్వామి టెంపుల్, ఎడి బిల్డింగ్ తదితర ప్రాంతాలలో దాదాపు 20 సంవత్సరాలు నుండి 570 మంది కార్మికులు పని చేస్తుంటే, అందులో 250 మంది కార్మికుల్ని తొలగించాలని టీటీడీ హెల్త్ టెండర్‌లో నిబంధనలు పెట్టడం అన్యాయమని, పనిచేస్తున్న కార్మికులందరినీ యధావిధిగా కొనసాగించాలని కోరుతూ నేడు ఎస్వి ఆర్ట్స్ కాలేజ్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా టీటీడీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు టి. సుబ్రమణ్యం, సిఐటియు ప్రధాన కార్యదర్శి కే. వేణుగోపాల్, సిఐటియు నగర కార్యదర్శి వర్గ సభ్యురాలు పి బుజ్జి మాట్లాడుతూ కొత్తగా హెల్త్ టెండర్ తగ్గించుకున్న ఏ వన్ సర్వీస్ కంపెనీ టెండర్ అగ్రిమెంట్ లో పొందుపరచిన విధంగా టీటీడీ నిర్ణయించిన మేరకు 320 మంది కార్మికులను తీసుకుంటామని చెబుతున్నారని అన్నారు. ఏళ్ల తరబడి పనిచేస్తున్న కార్మికులను ఉన్నఫలంగా తొలగించాలని టీటీడీ తీసుకున్న నిర్ణయాన్ని తప్పు పట్టారు. ఏ ఒక్క కార్మికుల్ని తొలగించిన సిఐటియు ఆందోళన చేపడుతుందని తెలిపారు. సమస్యను తీవ్రతరం కాకుండా టీటీడీ యాజమాన్యం గతంలో పనిచేస్తున్న కార్మికులందరిని యధావిధిగా కొనసాగించడం కోసం తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ అవసరమైతే రేపు ఆందోళన చేపట్టక తప్పదని అన్నారు. ధర్నా కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్ : ఉషోదయ వాకర్స్ అసోసియేషన్, పుత్తూరు వారిచే పుత్తూరు మండలం గోపాలకృష్ణ పురం ,ఎంపీపీ స్కూల్ ఆవరణలో మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపు కి ముఖ్య అతిథిగా డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ .ప్రభాకర్ రాజు అతిథులుగా ఎంఈఓ తిరుమలరాజు, ఎంపీపీ స్కూల్ హెడ్ మాస్టర్ సుబ్రహ్మణ్యం రాజు లు పాల్గొన్నారు. నారాయణాద్రి హాస్పిటల్, వాసన్ ఐ కేర్ హాస్పిటల్, ఆపిల్ డెంటల్ కేర్ ఇంటర్నేషనల్ హాస్పిటల్ తిరుపతి వారిచే మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 350 మంది రోగులకు ఉచితంగా షుగరు, బిపి, ఈసిజి కంటి పరీక్షలు ,దంత పరీక్షలు చేసి మందులు ఉచితముగా అందజేశారు.ఈ కార్యక్రమంలో వాసన్ ఐ కేర్ డాక్టర్ బాలకృష్ణ , నారాయణాద్రి హాస్పిటల్. డాక్టర్ చైతన్య, ఆపిల్ డెంటల్ కేర్ హాస్పిటల్ డాక్టర్ ప్రియాంక, ప్రముఖ ఫార్మసిస్ట్ (బెంగళూరు) సుధాకర్ వర్మ పాల్గొన్నారు .సిబ్బంది వెంకటేష్, నవీన్, చంద్ర ,కృష్ణ, మొదలగు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు .మెడికల్ క్యాంపు ఆర్ రమేష్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించగా వాకర్స్ ఇంటర్నేషనల్ ఏరియా కోఆర్డినేటర్ కోనేటి రవిరాజు, అసోసియేషన్ అధ్యక్షులు బి. బాబు, కార్యదర్శి రామ్మోహన్ వర్మ ,జాయింట్ సెక్రెటరీ ఆర్. రమేష్ రాజు ,వైస్ ప్రెసిడెంట్ రమేష్ నాయుడు, గ్రామ పెద్దలు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు రామచంద్రరాజు, ప్రసాదరావు, బాబు వాకర్ సభ్యులు పాల్గొన్నారు.

నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా పనిచేసాం
ఎమ్మెల్యే కురుగొండ్ల

విశాలాంధ్ర -బాలాయపల్లి : రాష్ట్రాభివృద్ధి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేసే వ్యక్తి మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. ఆదివారం నాయుడుపేట వెంకటగిరి రోడ్డు మార్గంలో గల గొల్లగుంట వద్ద ముప్పాల గురువేంద్ర ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే గా గెలిచాక మొట్టమొదటి సారిగా మండలంలో కి రావడంతో టపాకాయలు, మహిళల హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం చిలమనూరు గ్రామంలో వెలసియున్న ఎల్లమ్మదేవత కు పొంగళ్ళు కార్యాక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు అదిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభ ఏర్పాటు చేశారు.

సామాన్య కార్యకర్తలా పనిచేస్తాం: సింగం శెట్టి

తెలుగుదేశం పార్టీ లో సామాన్య కార్యకర్తలా పనిచేస్తానని వెంకటగిరి మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సింగం శెట్టి భాస్కర్ రావు అన్నారు. అలాగే మెట్ట ప్రాంతమైన చిలమనూరు పక్కన 11 గ్రామాలకు గాను 1300 ఎకరాలు కు సాగునీరు అందించాలని అభ్యర్తించారు. అలాగే చిలమనూరు ఎస్సీ కాలనీ మీదుగా 11కేవీ విద్యుత్ పోతున్నందువల్ల ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్నారని దానిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అనంతరం ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ చిలమనూరు గ్రామంతో పాటు చుట్టు పక్కల గ్రామాల్లోని ప్రతి ఎకరాకు తెలుగుగ నీరు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. చిలమనూరు గ్రామంలో ఎస్సీ కాలనీలో ఇళ్లపై వెలుతున్న 11కె వి విద్యుత్ తీగలను దారిమళ్లించేలా చర్యలు చేపడుతామన్నారు.గత ఐదేళ్ల వైసీపీ పాలనతో రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కి వెళ్లిందన్నారు.కేంద్రంలో కూటమి ప్రభుత్వం ఉండడంతో రాష్ట్రంలో మన ముఖ్యమంత్రి సారధ్యంలో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు.అందరూ సమన్వయంతో పని చేసిఅభివృద్ధి కి పాటుపడుదామన్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు రాయి మస్తాన్ నాయుడు, క్లస్టర్ ఇన్చార్జి రాయి సత్యం నాయుడు, ఎయంసీ మాజీ చైర్మన్ సింగంశెట్టి భాస్కర్ రావు,మండల ప్రధాన కార్యదర్శి కూసు శ్రీహరి, వైస్ ఎంపీపీ బట్టేపాటి మురళి మోహన్ రెడ్డి తెలుగు యువత అధ్యక్షులు దాసరి కోటేశ్వరరావు,. దాసరి రాజగోపాల్ నాయుడు, దాసరి ప్రభాకర్ నాయుడు, పులికొల్లు రాజేశ్వరావు, నల్లభోతుల మురళి, సిసి నాయుడు, మల్లెమాల గోపీకృష్ణా రెడ్డి, కొర్రపాటి రామచంద్ర నాయుడు,చిత్తూరు ఈశ్వరయ్య, వేళ్ల సురేంద్ర రెడ్డి వెంకటకృష్ణ రెడ్డి,బద్దెవోలు కళ్యాణ్ రెడ్డి,శేఖర్ నాయుడు, మోడె బాలరాజు, తాళ్ల వెంకటేష్ గౌడ్, కాట్రగుంట మురళి తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ కార్యక్రమంలో కురుగొండ్ల

విశాలాంధ్ర-వెంకటగిరి: వెంకటగిరి పట్టణములోని మదర్ అకాడమీ ఫంక్షన్ హాల్ నందు పదవి విరమణ చేయుచున్న పునుగోటి సుబ్రమణ్యం పదవీ విరమణ కార్యక్రమం లో వెంకటగిరి రాజా గారు శ్రీ సాయికృష్ణ యాచేంద్ర మరియు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి రిషిత రెడ్డి తో కలిసి పాల్గొన్న వెంకటగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ అలాగే పునుగోటి సుబ్రమణ్యం దంపతులను సన్మానించిన నియోజక వర్గ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ. ఈ కార్యక్రమంలో డక్కిలి, వెంకటగిరి రూరల్ మండలాల అధ్యక్షులు, తిరుపతి పార్లమెంట్ కమీటీ సభ్యులు, రాష్ట్ర,పట్టణ కమిటీ, అనుబంధ కమిటీ, జనసేన,బీజేపీ తెలుగుదేశం పార్టీ నాయకులు టీచర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

గత అరాచక ప్రభుత్వం నుండి విముక్తి పొందాం

- విజయోత్సవ సభలో పొన్న యుగంధర్

విశాలాంధ్ర-కార్వేటినగరం : గత వైసిపి అరాచక ప్రభుత్వము నుండి రాష్ట్ర ప్రజలంతా విముక్తి పొందామని జీడి నెల్లూరు జనసేన ఇంచార్జ్ పొన్న యుగంధర్ అన్నారు. కార్వేటినగరంలో ఆదివారం జ్వరం రాజుల స్వామి ఆలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన విజయోత్సవ సభకు పొన్న యుగంధర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నాగేశ్వర రాజు మాట్లాడుతూ గత ఐదేళ్లలో ప్రజలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారని వాటికి ఎన్నికల్లో ప్రజలు వైసిపి ప్రభుత్వానికి సరైన గుణపాఠం చెప్పారని గుర్తు చేశారు. జూలై 1న వృద్ధాప్య పెన్షన్ ను ప్రతి గ్రామంలో పండుగ వాతావరణం లో జరుపుకోవాలని కుటమి సభ్యులకు పిలుపునిచ్చారు. మాజీ వైస్ ఎంపీపీ జనార్ధన్ రాజు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో గుంతలా మయంగా ఉన్న రోడ్లు యుగంధర్ ఎంతో పోరాటం చేశారని దాంతో అక్కడక్కడ గుంతలను పూడ్చారని పేర్కొన్నారు. అనంతరం బీసీ సంఘం అధ్యక్షులు రవి యాదవ్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల లో పొన్న యుగంధర్ ఎన్నో కార్యక్రమాలు చేపట్టి వైసిపి ప్రభుత్వంలో కేసులు కూడా నమోదు చేశారని పేర్కొన్నారు. బిజెపి నాయకుడు యువరాజు మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాన మంత్రిగా నరేంద్ర మోడీ, రాష్ట్రంలో కోట మీ తరఫున సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. ఈ క్రమంలో భాగంగా పొన్న యుగంధర్ ను సశాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ అధ్యక్షులు చెంగల్రాయల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేంద్ర రెడ్డి, వాసుదేవ రెడ్డి, ముని చంద్రారెడ్డి,ఇందిరమ్మ, మురళీ కృష్ణారెడ్డి, పయణి రెడ్డి, జనసేన పార్టీ అధ్యక్షులు శోభన్ బాబు, చిరంజీవి, పురుషోత్తం,లతీష్,రాఘవ,సురేష్ రెడ్డి,రమేష్,తులసీరామ్,అమ్ములు,దాము, టిడిపి నాయకులు పవన్ కుమార్,ఎం మోహన్,ధనంజయరాజు, ప్రసాద్,ప్రకాష్, తిరుమల,దయానిధి,చంద్ర మౌళి రెడ్డి , అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలోఉపాధ్యాయులదే కీలకపాత్ర

పులివర్తి సుధా రెడ్డి

విశాలాంధ్ర- పాకాల : విద్యార్థుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర అని చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి తెలిపారు. ఆదివారం మండలంలోని చెన్ను గారి పల్లి గ్రామపంచాయతీ మణిపిరెడ్డిపల్లి సమీపంలోని ప్రైవేట్ కల్యాణ మండపంలో నిర్వహించిన ప్రధానోపాధ్యాయులు వెంకటస్వామి ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పులివర్తి సుధా రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో బిడ్డల భవిష్యత్తుపై తల్లిదండ్రుల తర్వాత బాధ్యత తీసుకునేది ఉపాధ్యాయులేనన్నారు. విద్యార్థుల భవిష్యత్తును బంగారు బాటగా మార్చడంలో ఉపాధ్యాయుల కీలక పాత్ర పోషిస్తారని, సమాజంలో రాణించడానికి ఉపయోగపడే మేధాశక్తిని ఉపాధ్యాయులు మాత్రమే అందించగలరన్నారు. దేశంలో ఎంతటి మహోన్నత వ్యక్తి అయినా ఒక గురువుకు శిష్యుడేనని కావున గురువులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఉపాధ్యాయుడైనటువంటి వెంకటస్వామి ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని ఉద్యోగ విరమణ చెందుతున్న ఆయనకు అభినందనలు అభినందనలు తెలియజేశారు. తన వృత్తి ద్వారా ఎందరినో సమాజ పౌరులుగా తీర్చిదిద్దిన ఆయన శేష జీవితం ఆనందంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి, మండల విద్యాశాఖ అధికారులు బాబ్జి , లింగయ్య విశ్రాంత ఉపాధ్యాయులు చెంగయ్య నాయుడు ,ఆంజనేయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అలంకారప్రాయంగా విద్యుత్ శాఖ అతిథి భవనం

ప్రారంభం కాకమునుపే అతిథి భవనాన్ని విజిలెన్స్ సీజ్ చేసిన వైనం

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు మండలం చెరివి సబ్స్టేషన్ పరిధిలో నిర్మించిన విద్యుత్ శాఖ అతిథి భవనం అలంకారప్రాయంగా మారింది.శ్రీసిటీలో పారిశ్రామీకరణ వేగవంతం కావడంతో పలు పరిశ్రమలలో వినియోగిస్తున్న విద్యుత్కు సంబంధించి ప్రతి నెల విద్యుత్తు ఉన్నతాధికారులు మీటర్ రీడింగ్ తీయడం తప్పనిసరి.ఈ నేపథ్యంలో ఒకటి రెండు రోజులు ఇక్కడే ఉండాల్సిన పరిస్థితి ఉంటుంది. అయితే వసతి భవనం లేకపోవడంతో తడ, సులూరుపేట వంటి సమీప ప్రాంతాలకు వెళ్లి అద్దె గదుల్లో ఉండే పరిస్థితి నెలకొంటుంది.పైగా రాష్ట్ర, జిల్లాస్థాయి విద్యుత్ శాఖ అధికారులు అప్పుడప్పుడు శ్రీసిటీని సందర్శించి వెళ్తుంటారు.వీరికి కూడా విశ్రాంతి తీసుకోవడానికి భవన వసతి లేకపోవడంతో విద్యుత్ శాఖ అధికారులు దీనిపై దృష్టి సారించారు.ఇందులో భాగంగానే శ్రీసిటీ పరిధిలోని సిద్ధమఅగ్రహారం సమీపంలో మూడేళ్ల క్రితమే విద్యుత్ శాఖకు సంబంధించిన అతిథి భవనాన్ని నిర్మించడం జరిగింది. దాదాపు 25 లక్షల రూపాయల వ్యయంతో అతిథి భవనాన్ని నిర్మించినట్టు తెలిసింది.నిర్మాణంలో భాగంగా గ్రౌండ్ ఫ్లోర్తో పాటు మొదటి అంతస్థు కూడా నిర్మించారు.అయితే నిబంధనల మేరకు నిర్మాణ పనులను సమాధిత కాంట్రాక్టర్ చేయాల్సి ఉంది.కానీ అప్పట్లో అక్కడ విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఓ లైన్ మ్యాన్ కాంట్రాక్టర్ అవతారం ఎత్తినట్లు ఆరోపణలు వినిపించాయి.ఈ క్రమంలోనే లైన్ మ్యాన్ విద్యుత్ శాఖ అతిథి భవన నిర్మాణ పనులను చేపట్టి పూర్తి చేశారు.అయితే అతిథి భవన నిర్మాణంలో ప్రతిపాదిత అంచనా వ్యయానికి మించి పనులను చేయడం,పలు పరిశ్రమల నుంచి అధిక మొత్తంలో విరాళాలు సేకరించి దుర్వినియోగం చేసినట్టు అప్పట్లో ఆరోపణలు మిన్నంటాయి.ఈ నేపథ్యంలో విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు రంగంలోకి దిగారు.ఈ క్రమంలో అతిథి భవనానికి బీగాలు వేసి విజిలెన్స్ అధికారులు సీజ్ చేసినట్టు సమాచారం.దీంతో విద్యుత్ శాఖ అతిథి భవనం పూర్తయిన వినియోగంలోకి రాలేదు.అతిథి భవనానికి బీగాలు వేసి ఏడాదిన్నర పూర్తి కావస్తున్న ఇంతవరకు ప్రారంభానికి నోచుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది.అతిథి భవన నిర్మాణానికి సంబంధించి వచ్చిన ఆరోపణలపై విజిలెన్స్ అధికారులు చేపట్టిన విచారణ ఏమైందో అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.పైగా విజిలెన్స్ అధికారులు సీజ్ చేసిన అతిథి భవన తలుపులు తెరిపించాలన్న ధ్యాస ఉన్నతాధికారులలో లోపించడంపై విమర్శలు లేకపోలేదు.ఇప్పటికైనా సంబంధిత విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు దీనిపై స్పందించి అలంకార ప్రాయంగా మారిన విద్యుత్ శాఖ అతిథి భవనాన్ని ప్రారంభించడానికి తగు చర్యలు తీసుకోవడంతో పాటు వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రకృతి విలేజ్ మార్ట్ ప్రారంభం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణం తెట్టు దగ్గర ప్రకృతి విలేజ్ మార్ట్ ను ఆదివారం శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి ప్రారంభించారు. అదేవిధంగా ప్రకృతి విలేజ్ మార్ట్ నిర్వాహకులు కోగిల మణి, సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. వ్యాపారం బాగా అభివృద్ధి చెందాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు విజయకుమార్, కన్నలి ప్రతాప్ రెడ్డి, కాసరం రమేష్, ప్రసాద్, ప్రకృతి విలేజ్ మార్ట్ సీఈవో, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రహదారి ప్రక్కనే హెూటల్ వ్యర్థాలు పట్టించుకోని పాలకులు

విశాలాంధ్ర-తడ: మండల పరిధిలోని తడ శ్రీకాళహస్తి రోడ్డు ప్రక్కన గుర్తుతెలియని వారు హెూటల్ వ్యర్థాలు పారవేయడంతో కూల్లిన వ్యర్థాల నుండి వచ్చే దుర్వాసనతో వాహనదారులు పాదచారులు అసౌకర్యానికి గురవుతున్నారు. శ్రీకాళహస్తి రోడ్డు సమీపంలోని హెూటల్లు, రెస్టారెంట్లు, క్యాంటీన్ నిర్వహకులు రాత్రి సమయాలలో వ్యర్ధ పదార్థాలను రహదారి ప్రక్కనే వేయడంతో తడ ఉన్నత పాఠశాలకు వచ్చే విద్యార్థులు సమీపంలోని పరిశ్రమ కార్మికులు , రాఘవ క్వార్టర్స్ లో నివాసముండే ప్రజలు కుళ్ళిన వ్యర్థ పదార్థాల వల్ల ముక్కున వేలు వేసుకొని వెళ్లే పరిస్థితి ఏర్పడుతుంది ఆ రహదారిపై వెళ్లే ప్రతి ఒక్కరూ వ్యర్థాల నుండి వచ్చే దుర్వాసన వల్ల ముక్కు మూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. నెలల తరబడి ఈ వ్యర్థ పదార్థాలు రహదారి ప్రక్కన వేయడం వల్ల సమీపంలో నివసించే బీ సీ హాస్టల్ విద్యార్థులు దోమల బెడదతో బెంబేలెత్తిపోతున్నారు స్థానిక పంచాయతీ అధికారులు ఈ వ్యర్థాలను తొలగించకపోవడంతో డంపింగ్ యార్డ్ ను తలపిస్తోంది . అప్పుడప్పుడు కురుస్తున్న వర్షాలకు రహదారి పక్కన పేరుకుపోయిన చెత్త వల్ల దోమల బెడదతో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని స్థానికులు వాపోతున్నారు ఇప్పటికైనా పంచాయతీ అధికారులు దృష్టి సారించి రోడ్డు పక్కన పేరుకుపోయిన చెత్తను తొలగించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

పెద్దిరెడ్డి కుటుంబాన్ని జిల్లా నుంచి బహిష్కరించాలి: టిడిపి

విశాలాంధ్ర -చిత్తూరు :పుంగనూరు ఇంకా తమ జాగీర్ అని భ్రమల్లో ఉన్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికుటుంబాన్ని జిల్లా నుంచి బహిష్కరించాలని టిడిపి నేతలు సప్తగిరి ప్రసాద్ కోదండయ్య మోహన్ రాజ్ తదితరులు డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వారి విలేకరులతో మాట్లాడుతూ రాజ్యాంగం గురించి నిదున్ రెడ్డి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. పెద్దిరెడ్డి రాజకీయ జీవితం ముగిసిన అధ్యాయమని చెప్పారు. చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి కుటుంబం వలన శాంతిభద్రతలకు భంగం వాటిల్లే అవకాశం ఉన్నందున పెద్దిరెడ్డి కుటుంబాన్ని జిల్లా బహిష్కరణ చేయలన్నారు. మిధున్ రెడ్డి ప్రెస్ అధికారం శాశ్వతం కాదని, ప్రజలు తమకు 40 శాతం ఓట్లు వేశారని, రాజ్యాంగ హక్కు గురించి, రాజ్యాంగ హక్కు ప్రకారం నేను నా నియోజకవర్గంలో పర్యటిస్తానని అనడం విడ్డూరంగా ఉందన్నారు. మా నియోజకవర్గానికి రావద్దని ప్రజలు హెచ్చరిస్తున్నప్పటికీ, బలవంతంగా ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేయటానికి పుంగనూరు వెళ్లడానికి ప్రయత్నించడం రెచ్చగొట్టే పని అన్నారు. శాంతి భద్రతల గురించి మిథున్ రెడ్డి మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్టు అనిపిస్తుందని, గత ఐదు సంవత్సరాలుగా పుంగనూరు నియోజకవర్గంలో అరాచకం సృష్టించినటువంటి కుటుంబం పెద్దిరెడ్డి కుటుంబం. ప్రజలకి కనీస స్వేచ్ఛ లేకుండా చేసి దాదాపు 2000 మంది పైన 307 కేసులు పెట్టి తమ అధికార దుర్వినియోగాన్ని చూపిన కుటుంబం పెద్దిరెడ్డి కుటుంబమని ఆరోపించారు. వాళ్లు ఈరోజు శాంతిభద్రతలు గురించి, నిజాయితీ గురించి, రాజ్యాంగం గురించి మాట్లాడుతుంటే నవ్వొస్తుందని అన్నారు. పెద్దరెడ్డి కుటుంబం యొక్క రాజకీయ జీవితం ఇక ముగిసిన అధ్యాయమని, ఇక రాజకీయ సన్యాసం తప్పదని టిడిపి నాయకులు తెలిపారు.

ఎంపీ మిధున్ రెడ్డి రాకూడదంటూ నిరసన

విశాలాంధ్ర-పుంగనూరు:-రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి తన పార్టీ నాయకులు కార్యకర్తల తో సమావేశం కావడం కొరకు పుంగనూరుకు విచ్చేస్తుండడంతో పుంగనూరులో ఘర్షణలు జరిగే అవకాశం ఉన్నదని పోలీసులు ఆయనను గృహ నిర్బంధం చేయడం జరిగింది కానీ పుంగనూరు పట్టణం లో ఎన్డీఏ కూటమి నేతలు టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్లో చేరుకొని మిధున్ రెడ్డి గో బ్యాక్ గో బ్యాక్ అంటూ నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్డీఏ పార్టీ నేతలు మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పెద్ద రెడ్డి కుటుంబం అనేక అవినీతి కార్యక్రమాలు చేపట్టి పేద ప్రజల ఆస్తులను కొల్లగొట్టడం జరిగిందన్నారు అంతేగాక మా పార్టీకి చెందిన నేతలు కార్యకర్తలు పైన దాదాపు 500 పైన అక్రమ కేసులు పెట్టి తమ కుటుంబాలకు దూరం చేస్తూ మూడు నెలల పాటు జైల్లో ఉంచడం జరిగింది అన్నారు అనేక కుటుంబాలు తీవ్ర ఆందోళన చెంది వీధిపాలు కావడం మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వారి కుమారుడు రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి మా నాయకులు నారా చంద్రబాబు నాయుడు పుంగనూరు పర్యటన నేపథ్యంలో పట్టణం మీదుగా వెళ్లాలనుకుంటే రానివ్వకుండా అడ్డుకోవడం జరిగిందన్నారు అంతేగాక కుప్పం తన సొంత నియోజకవర్గం గృహనిర్బంధాలు చేసి తీవ్ర ఇబ్బంది పెట్టడం జరిగిందన్నారు ఇలా అనేక తప్పులు చేసి మమ్మల్ని ఇబ్బంది పెట్టిన పెద్దిరెడ్డి కుటుంబం సంబంధించిన నాయకులు ఏ ఒక్కరు పుంగనూరుకు ఈ ఐదు సంవత్సరాలు పాటు రాకూడదని హెచ్చరిస్తున్నామన్నారు అంతేగాక బిజెపి పార్టీ మైనార్టీలకు వ్యతిరేకమని ప్రచారం చేసి ఓట్లు పొందిన తండ్రి కొడుకులు తీరా బిజెపికి లోకసభలో మద్దతు తెలిపారు అన్నారు అటువంటి వ్యక్తులను క్షమించే ప్రసక్తి లేదని ముస్లిం సోదరులు హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు సీవీ రెడ్డి పోలీస్ గిరి శ్రీకాంత్ మాధవరెడ్డి సుబ్రమణ్యం రాజు సయ్యద్ సుహేల్ భాష జనసేన నేతలు పగడాల రమణ విరుపాక్షి బీజేపీ నేతలు అయూబ్ ఖాన్ నరసింహులుతదితరులు పాల్గొన్నారు.

17న మళయాల స్వామి పుస్తక ఆవిష్కరణ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీ మళయాల స్వామి పుస్తక ఆవిష్కరణ చేయనున్నట్లు వేదిక సభ్యులు తెలిపారు. మళయాలస్వామి పుస్తక ఆవిష్కరణకు సంబంధించి చర్చించడానికి సామాజిక సమరసత వేదిక సభ్యులు ఆదివారం శ్రీకాళహస్తి పట్టణంలోని సరస్వతి శిశుమందిర్ లో సమావేశం నిర్వహించారు. ఏ గ్రామాల నుంచి ఎంతమంది వస్తారో దాని మీద పని విభజన చేశారు. అనంతరం పుస్తకావిష్కరణ కార్యక్రమ ఆహ్వాన పత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నుంచి శ్రీధర్, బాలసుబ్రహ్మణ్యం, సుబ్బరామిరెడ్డి, సమరసత వేదిక అధ్యక్షులు వీరాస్వామి కార్యదర్శి ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

'యస్' ఆధ్వర్యంలో వైద్యులకు సన్మానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: యంగ్ ఎంప్లాయిస్ సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే ను పురస్కరించుకుని ఆదివారం శ్రీకాళహస్తి మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న పలువురు వైద్యులను సన్మానించారు. యంగ్ ఎంప్లాయిస్ సోషల్ సర్వీస్ సంస్థ అధ్యక్షులు హేమ్ కుమార్ ఈ సన్మానం చేశారు. ఈ సందర్భంగా హేమకుమార్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు వైద్యం చేస్తున్నటువంటి వైద్యులను సత్కరించడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ఎంపేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాహుల్ రాజ్, డాక్టర్ ప్రవంతి, (గజేంద్ర నగర్ ఆరోగ్యకేంద్రం) డాక్టర్ రూపేష్ (భాస్కర్ పేట ఆరోగ్య కేంద్రం), ఏరియా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ జయ గోపాల్, నెల్లూరు గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శరత్ కృష్ణ, ఎంజీఎం హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంటు డాక్టర్ వివేక్ చైతన్య, కడప జిల్లా జమ్మలమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ కె. దుర్గాప్రసాద్ తదితరులను దుశ్శాలువ, మెమెంటోతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు ముఖేష్, పూజ, నారాయణ, శ్రీనివాసులు, చంద్రకాంత్, కాంగ్రెస్, ప్రదీప్ కుమార్, మోక్షిత తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్ మాస్టర్ పదవీ విరమణ కార్యక్రమంలో కురుగొండ్ల

విశాలాంధ్ర-వెంకటగిరి: వెంకటగిరి రైల్వే స్టేషన్ వద్ద స్టేషన్ మాస్టర్ శేషగిరిరావు పదవి విరమణ చేయుచున్న కార్యక్రమంలోవెంకటగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ పాల్గొన్నారు. స్టేషన్ మాస్టర్ శేషగిరిరావు దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డక్కిలి మండల అధ్యక్షులు, తిరుపతి పార్లమెంట్,పట్టణ జనసేన, బీజేపీ, తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు రైల్వే స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ మూలస్థానమ్మకు గ్రామ పొంగళ్ళు

గ్రామ పొంగళ్ళలో పాల్గొన్న పులివర్తి సుధా రెడ్డి

విశాలాంధ్ర - చంద్ర గిరి: చంద్రగిరి మండలం, రామిరెడ్డిపల్లి పంచాయతీ కూచువారి పల్లె, నాగయ్య గారి పల్లె గ్రామస్తులు సత్యప్రమాణాలకు నెలవైె కొలువుదీరిన శ్రీ మూలస్థాన ఎల్లమ్మ తల్లి గ్రామ పొంగళ్లతో మొక్కులు చెల్లించుకున్నారు. చంద్రగిరి గ్రామదేవతగా భక్తుల కొంగుబంగారమై వెలుగొందుతున్న శ్రీ మూలస్థాన ఎల్లమ్మ తల్లి ఆలయంలో జరుగుతున్న గ్రామ పొంగళ్ళుకు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి హాజరయ్యారు. ఉమ్మడి మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయానికి భారీగా చేరుకుని సుధా రెడ్డి ప్రత్యేక ఆహ్వానం పలికారు. గ్రామస్తులతో కలిసి అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ గ్రామ పొంగళ్లలో భాగస్వాములైనారు. గ్రామస్తులతో కలిసి శ్రీ మూలస్థాన ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవారికి అమ్మవారిని ప్రార్థించారు. గ్రామ పొంగళ్లలో చంద్రగిరి మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

ఉత్తమ కమ్యూనిస్టు ఎవి వర్మ

ఎర్రజెండా నీడన నా అనుభవాలు పుస్తకావిష్కరణ సభలో నేతలు పి మధు, సిహెచ్ నర్సింగరావు ఉద్ఘాటన

విశాలాంధ్ర-తిరుపతి: సమ సమాజ స్థాపన కోసం , అహర్నిశలూ శ్రమించిన ఉత్తమ కమ్యూనిస్టు ఏవి వర్మ అని, ఆయన జీవితం కార్యకర్తలకు ఓ విజ్ఞాన గని అంటూ సిపిఎం అఖిలభారత నేత, మాజీ రాజ్యసభ సభ్యులు పెనుమల్లి మధు, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావులు ఉద్ఘాటించారు. తిరుపతిలోని వేమన విజ్ఞాన కేంద్రంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి అధ్యక్షతన " ఎర్ర జెండా నీడన నా అనుభవాలు" పుస్తకావిష్కరణ సభ ను ఆదివారం ఉదయం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా హాజరైన పెనుమల్లి మధు మాట్లాడుతూ... సమ సమాజ స్థాపన కోసం, నమ్ముకున్న సిద్ధాంతం కోసం 70 సంవత్సరాలుగా నిక్కచ్చిగా నిలబడటమే కాకుండా, అదే పంథాలో తన కుటుంబాన్ని అంతటిని ఎర్రజెండా బాటలోనే నడిపించిన ఏవి వర్మ జీవితం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగ్ రావు మాట్లాడుతూ సొంత లాభం కొంత మానుకొని.. పొరుగు వాడికి సాయపడవోయ్"అన్న గురజాడ అప్పారావు సూక్తులు ఆచరణలో చూపిన ఆదర్శవాది ఏవి వర్మ అని కొనియాడారు. పోస్టల్ డిపార్ట్మెంట్ యాజమాన్యం " సరళీకరణ విధానాల్లో భాగంగా పోస్టల్ విభాగాలనూ ప్రైవేటీకరణ చేయాల్సిందే. అది భగవంతుని నిర్ణయం. అనంతరం పుస్తక సమీక్ష చేసిన సీనియర్ జర్నలిస్టు రాఘవ మాట్లాడుతూ ఈ పుస్తకం తేలిగ్గా ఉన్నప్పటికీ అందులోని భావం మాత్రం భారంగా, బలం గా ఉందన్నారు. సభాధ్యక్షులు కందారపు మురళి మాట్లాడుతూ గుర్తింపు కోరని కమ్యూనిస్టు ఏవి వర్మ అని కొనియాడారు. టిటిడి పాలకమడలి మాజీ సభ్యులు ఓవి రమణ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం దేశభక్తి ముసుగులో విధ్వంసం సృష్టిస్తోందని, ప్రశ్నించే గొంతుకలే ఈ సమాజానికి అత్యంత అవసరమని పేర్కొన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి మాట్లాడుతూ గొప్పలు త్యాగాలు చెప్పడానికి కాదు.. భవిష్యత్ తరాలు వారికి స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించే వర్మ జీవితా అనుభవాలను పుస్తక రూపంలో తీసుకురావడం అభినందనీయమన్నారు. ఎలాంటి నాయకత్వ స్థానాన్ని ఆశించకుండా, ఆ స్థాయిలో పనిచేసే అనేక పోరాటాలకు నాయకత్వం వహించిన వర్మ గారి సేవలు ప్రశంసనీయమన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి 100వాస నాగరాజు మాట్లాడుతూ... వర్మ గారి స్ఫూర్తిని భావితరాలకు అందించాలన్న లక్ష్యమే ఈ పుస్తక ఆవిష్కరణకు నూతన ఒరవడి అన్నారు. "వింటే భారతం వినాలి తింటే గారెలు తినాలి" అన్న ఆర్యోక్తిని " ఉంటే కమ్యూనిస్టులా ఉండాలి... కంటే ఆడబిడ్డల్నే కనాలి"అనేలా వర్మ జీవితాన్ని ఉదాహరించ వచ్చని అన్నారు. రిపబ్లికన్ పార్టీ దక్షిణ భారత అధ్యక్షులు అంజయ్య మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో నిర్వహించిన అనేక పోరాటాల్లో ఏవి వర్మ పాత్ర కీలకమైంది అన్నారు. స్విమ్స్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మునస్వామి మాట్లాడుతూఈ సభను పుస్తక ఆవిష్కరణ సభ అనడం కంటే ఈ సమాజానికి సంస్కరణ సభ అనడం సబబేమోనని ఉద్ఘాటించారు. ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు జిబిఎస్ మణ్యం, ప్రముఖ సాహితీవేత్త దామోదరం, నిమ్మగడ్డ నాగేశ్వరరావు, వర్మ సోదరులు పున్నారావు, నాగేశ్వరరావు, అవనిగడ్డ లక్ష్మి, కుమార్తెలు అవనిగడ్డ కళ్యాణి, అవనిగడ్డ వనజ, అవనిగడ్డ పద్మజ, మనుమడు ఏవి చైతన్య, మనవరాళ్లు లహరి, హరిణి పాల్గొన్నారు.

నువ' డైమండ్ కలెక్షన్ పరిచయం చేసిన

మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్

కరీనా కపూర్ ఖాన్ చేతుల మీదుగా ఆవిష్కరణ

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ 'నువ' డైమండ్ కలెక్షన్ పరిచయం చేస్తూ సినీ నటి కరీనా కపూర్ ఖాన్ చేతుల మీదుగా ఆవిష్కరణ చేసింది. 13 దేశాలలో, 350 షోరూములతో, బలమైన రిటైల్ నెట్వర్క్గా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ విస్తరించి, ప్రపంచ వ్యాప్తంగా ఆరవ అతి పెద్ద జ్యువెలరీ రిటైలర్ గా ప్రఖ్యాతిగాంచింది. యుఏఇలో జరిగిన ఒక గ్రాండ్ ఈవెంట్లో 'నువ' పేరుతో తమ సరికొత్త వజ్రాభరణాల సేకరణను ఆవిష్కరించారు. ప్రఖ్యాత భారత సినీ నటి కరీనా కపూర్ ఖాన్ ఈ 'నువ' కలెక్షన్ను ఆవిష్కరించారు. కాలాతీత గాంభీర్యానికి పేరు గాంచి, 'నువ' సేకరణకు ప్రతిబింబంగా నిలిచే కరీనా, ఈ సేకరణల ప్రారంభానికి అంబాసిడర్గా పరిపూర్ణత చేకూర్చారు. ఇకపై భారతదేశంలోని అన్ని షోరూముల్లో 'నువ' సేకరణ అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు. ప్రకృతి ప్రసాదించిన సంక్లిష్టమైన ఆకృతులు, అలలు, వివిధ రూపాలు, మడతలు, అల్లికల నుండి ప్రేరణ పొంది, విలాసవంతమైన వజ్రాభరణాలుగా అద్భుతంగా రూపొందించబడిన ఒక వేడుక ఈ 'నువ' సేకరణ. సహజ ప్రపంచంలో కనిపించే గాంభీర్యం నుండి ప్రేరణ పొందడం ద్వారా సేకరణలోని ప్రతి అంశం ఎంతో సూక్ష్మంగా రూపొందించబడింది, శు ద్ధి చేయబడిందని, జీవితంలోని హెచ్చుతగ్గులను సమపాళ్లలో తీసుకునే పరిపూర్ణ మహిళ వలె అద్భుతమైన, క్లిష్టమైన కళాకృతిగా ఉద్భవించేలా తయారు చేయబడిందని కంపెనీ మలబార్ గ్రూప్ చైర్మన్ తెలిపారు. మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి. అహమ్మద్ మాట్లాడుతూ, "ప్రకృతి మరియు మహిళల అలుపెరగని స్ఫూర్తి, ఈ రెండింటినీ వేడుకగా జరుపుకునే 'నువ' సేకరణ పరిచయం చేయడం మాకు చాలా గర్వంగా ఉందన్నారు. నేటి మహిళలకు, శ్రేష్ఠత పట్ల వారి నిబద్ధతకు, ప్రకృతి సౌందర్యాన్ని, స్త్రీ సాధికారతను జరుపుకోవడానికి నిదర్శనంగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ యొక్క 'నువ' సేకరణ నిలుస్తుందని పేర్కొన్నారు.

హెచ్ఎం హేమారెడ్డి సేవలు

ఉపాధ్యాయులకు ఆదర్శం

విశాలాంధ్ర-కార్వేటినగరం: హేమారెడ్డి సేవలు ఉపాధ్యాయులకు ఆదర్శమని తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ శేఖర్ అన్నారు. కత్తెరపల్లి ఉన్నత పాఠశాలలో హెచ్ఎంగా విధులు నిర్వహిస్తూ ఆదివారం పదవీవిరమణ చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న డీఈవో మాట్లాడుతూ హేమారెడ్డి గతంలో కూడా కత్తెరపల్లి ఉన్నత పాఠశాల హెచ్ఎంగా పనిచేస్తూ, మండల విద్యాశాఖ అధికారిగా విద్యాభివృద్ధికి ఎన లేని కృషి చేశారన్నారు. అదే విధంగా జిల్లా స్థాయిలో డీసీఈబీ కార్యదర్శిగా పనిచేస్తూ జిల్లా స్థాయిలో కూడా విద్యాభివృద్ధికీ కృషి చేసిన ఘనత హేమారెడ్డికే దక్కుతుందన్నారు. అనంతరం సత్యవేడు వైస్సార్సీపీ కన్వీనర్ రాజేష్ మాట్లాడుతూ హేమారెడి విధినిర్వహణలో ఉపాధ్యాయులకు ఆదర్శమని కొనియాడారు. విద్యాభివృద్ధికి నితరంతం కృషి చేసిన వ్యక్తి ఆయన తెలిపరు. అలాగే పలు మండలాల నుంచి పదవీవిరమణ కార్యక్రమానికి విచేసిన పలువురు ఎంఈవోలు మాట్లాడుతూ హేమారెడ్డి క్రమశిక్షణకు మారు పేరని, విధినిర్వహణలో అంకిత భావంతో పని చేసిన వ్యక్తి అని తెలిపారు. అలాగే ఉపాధ్యాయులు, బంధువులు, స్నేహితులు మాట్లాడుతూ హేమారెడ్డి సేవలను కొనియాడారు.ఈ క్రమంలో భాగంగా హేమారెడ్డి, సుజల దంపతులను ఉపాధ్యాయ బృందం కాలువలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు ఉప విద్యాశాఖ అధికారి ప్రభాకర్రాజు, విశ్రాంతి తుడా ప్లానింగ్ అధికారి కృష్ణారెడ్డి, వైఎస్సార్సీపీ వైస్ ఎంపీపీ కార్తీక్, ఎంఈవోలు విజయకుమార్. బాబయ్య.రవి, ఓం నమశ్శివాయ. విశ్రాంతి ఎంఈవో రవిశంకర్, ఎస్టీయూ రాష్ట్ర నాయకుడు గాజుల నాగేశ్వర్రావు. కత్తెరపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, నాన్టీచింగ్ సిబ్బంది. విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

ఫించన్లు పెంపుదలతో పేదల బ్రతుకుల్లో వెలుగులు : కోట చంద్రశేఖర్

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు సామాజిక ఫించన్లు పెంపుదలతో వారి బ్రతుకుల్లో వెలుగులు నింపారని నాయీ బ్రాహ్మణ సాధికార సమితి టీడీపీ తిరుపతి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్ పేర్కొన్నారు. సోమవారం నుంచి ప్రారంభించనున్న ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ అన్ని విధాలా అభివృద్ధి చెందాలంటే అది ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు తోనే సాధ్యం అన్నారు. గత పాలకులు నిర్లక్ష్యం వలన రాష్ట్రం అప్పులు ఊబిలో కూరుకు పోయిన ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు ఫించన్లు పెంచినట్లు తెలిపారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని రీతిలో కనీవినీ ఎరుగని విధంగా ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా నేడు ఫించన్లు పంపిణీ చేస్తుండటం హర్షించదగ్గ విషయమని కోట చంద్రశేఖర్ పేర్కొన్నారు.

పెన్షన్ల పండగ సువర్ణ అక్షరాలతో లిఖించబడుతుంది

గాండ్ల, తెలికుల బిసి సాధికార సమితి రాష్ట్ర సభ్యులు కన్నావరం హరిబాబు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సామాజిక పెన్షన్‌దారులకు పెన్షన్ పెంచుతూ తీసుకున్న నిర్ణయం నేడు జూలై 1వ తేది నుండి అమలు కానున్నదని, రాష్ట్రంలో నేడు పెన్షన్ల పంపిణి పండగ సువర్ణ అక్షరాలతో లిఖించబడుతుందని గాండ్ల, తెలికుల బిసి సాధికార సమితి రాష్ట్ర సభ్యులు కన్నావరం హరిబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవ్వతాతలు ఆరోగ్యంగా సంతోషముగా ఉండడానికే, వితంతు ఒంటరి మహిళలకు ఆసరాగా చెప్పిన మాట ప్రకారం 3000 రూపాయల పెన్షన్ 4000 రూపాయలు గాను, దివ్యాంగులకు 3000 రూపాయల నుండి 6000 రూపాయలు గాను,తీవ్ర అనారోగ్యంతో బాధపడే వారికి 5000 రూపాయల నుండి పదివేల రూపాయలుగా, ట్రాన్స్ జెండర్లు,గీత కార్మికులు, మత్స్య కార వర్గాలకు 4000 రూపాయలు గాను ఎన్టీఆర్ భరోసా పేరుతో రేపు ఉదయం 6 గంటలకే పెన్షన్ ఇవ్వడం చాలా సంతోషకరమన్నారు. అది ఒక చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని, ఈ యొక్క కార్యక్రమాన్ని సువర్ణ అక్షరాలతో లిఖించబడుతుందని కన్నావరం హరిబాబు పత్రికా ముఖంగా తెలిపారు. గత చేతకాని పాలన లాగా ఇచ్చిన మాట తప్పి,విడతల వారీగా పెంచటం కాకుండా, ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి ఇవ్వటమే కాక, ఇచ్చిన హామీ ప్రకారం గత మూడు నెలల నుంచి పెంచిన పెన్షన్ తో కలిపి రూ.7 వేలు పంపిణీ దేశ చరిత్రలోనే సంచలనం అన్నారు. స్వయంగా ఒక ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు నేటి ఉదయం మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లి మండలం పెనుమాక గ్రామంలో పెన్షన్లను స్వయంగా లబ్ధిదారులకు అందజేయనున్నారని హరిబాబు తెలిపారు.

నాణ్యమైన విద్యను అందించడమే స్కెప్సా లక్ష్యం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించడమే స్కెప్సా ప్రధాన లక్ష్యమని శ్రీకాళహస్తి ఇంగ్లీష్ మీడియం ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చెవిరెడ్డి మధుసూదన రెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఆక్స్ ఫర్డ్ పాఠశాలలో ఆదివారం స్కెప్సా సమావేశం నిర్వహించారు. మొదటి జనరల్ బాడీ మీటింగ్ లో తీర్మానించిన విధంగా మన స్కెప్సా సభ్యులు ప్రభుత్వోద్యోగులు రిటైర్ అయిన భవాని స్కూల్ కరస్పాండెంట్ చిలకా రంగయ్యకు స్కెప్సా తరుపున ఘనంగా సన్మానించారు. అనంతరం సభ్యులు మాట్లాడుతూ ప్రైవేట్ స్కూల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు మంచి విద్యతో పాటు, భవిష్యత్తు కు ఉపయోగకరమైన శిక్షణ ఇవ్వాలన్నారు. అనంతర ప్రైవేట్ విద్యాసంస్థల సమస్యల పరిష్కారానికి కొన్ని నిర్ణయాలు తీసుకోవలసిన ఆవశ్యకత పై చర్చించారు. ఈ కార్యక్రమంలో స్కెప్సా అధ్యక్షుడు చెవిరెడ్డి మధుసూదన రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ లు కాయం సుబ్బరామిరెడ్డి, ఢిల్లీ బాబు, సెక్రెటరీ చంద్రశేఖర్, ట్రెజరర్ నెల్లూరు విద్యాసాగర్, దేరంగుల శ్రీధర్, సభ్యులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ వకుళా మాత ఆలయ వార్షికోత్సవం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :తిరుపతి రూరల్ మండలం పాత కాల్వ పంచాయితీ పేరూరు బండపై ఉన్న శ్రీ వకుళా మాత ఆలయంలో ఆదివారం వార్షికోత్సవ ఉత్సవం వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి, తోమాల, సహస్రనామార్చన నిర్వహించారు.అనంతరం విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం, రక్షబంధనం, అగ్ని ప్రతిష్ట, కలశారాధన, మహాశాంతి హోమం, పూర్ణాహుతి నిర్వహించారు.అనంతరం అమ్మవారి ఉత్సవర్లకు అష్టోత్తర కలశాభిషేకం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, విజిఓ బాలిరెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ శివకుమార్,ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

శ్రీ వకుళ మాత అమ్మవారికి
బంగారు పూత పూయబడిన కవచాలు బహుకరణ

పాతకాల్వకు చెందిన ఉంగరాల సుబ్రహ్మణ్యం అనే భక్తుడు రూ.1.24 లక్షల విలువైన బంగారు పూత పూయబడిన కవచాలను వకుళమాత అమ్మవారికి ఆదివారం విరాళంగా అందించారు.ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక శ్రేణి డిప్యూటీ ఈవో వరలక్ష్మికి ఆలయంలో దాత ఈ కవచాలను బహుకరించారు.

నేడు ఉదయం 6 గంటలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ ప్రారంభం..

జూలై 1 నుంచి పెంచిన పింఛన్లు ఇంటి వద్దే అందజేయాలి... ఎమ్మెల్యే
ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చడమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం...
మేనిఫెస్టోలో చెప్పినట్లు పింఛన్ ను ఒకేసారి రూ.వెయ్యి పెంపు...



విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :ఎన్టీఆర్ భరోసా పింఛన్లను జులై 1వ తేదీన ఉదయం 6 గంటలకు తిరుపతి రూరల్ మండలం ఓటేరు నుంచి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చేతుల మీదుగా కార్యక్రమం ప్రారంభం అవుతుంది. ఇకనుండి నుండి పెన్షనర్ల ఇంటి వద్దే సచివాలయ సిబ్బంది, ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా లబ్ధిదారుల ఇంటి వద్దనే పింఛన్ పంపిణీ చేయాలని పులివర్తి నాని అధికారులకు తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ జూలై 1 న 4 వేలకు పెంచిన పింఛన్ మొత్తాన్ని ఏప్రిల్, మే, జూన్ లకు పెరిగిన రూ. 1000 రూపాయల చొప్పున కలిపి ప్రతి పింఛన్ దారుకు మొత్తంగా రూ.7 వేల పింఛన్ ల మొత్తాన్ని జూలై 1వ తేదీన సచివాలయ ఉద్యోగులతో లబ్ధిదారుల ఇంటివద్దనే అందించడం జరుగుతుందని పులివర్తి నాని గారు తెలిపారు. అదే రోజు పింఛన్ల పంపిణీని పూర్తి చేయాలన్నారు. ఏమైనా మిగిలిపోయినచో మరుసటి రోజున తప్పక పూర్తి చేయాలనీ సూచించారు. పింఛనుదారులు జులై మొదటి రెండవ తారీఖులలో తప్పక అందుబాటులో వారి ఇంటి వద్ద అందుబాటులో ఉండాలని కోరారు. సామాజిక భద్రత పింఛను కొరకు ఎవ్వరూ కూడా పంచాయితీ కార్యాలయానికి వ్యయ ప్రయాసలకోర్చి రావాల్సిన అవసరం లేదని, లబ్ధిదారుల ఇంటి వద్దకే సచివాలయ సిబ్బంది, ప్రభుత్వ ఉద్యోగులు వచ్చి పంపిణీ చేస్తారని తెలిపారు.

ఎన్డీఏ కూటమి నాయకులు ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా పయనించాలి.

విశాలాంధ్ర - చంద్రగిరి: ఎన్డీఏ కూటమి నాయకులు సఖ్యతగా ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా పయనించాలని ఆ పార్టీ నాయకులు కోరారు. ఆదివారం భారతీయ జనతాపార్టీ చంద్రగిరి అసెంబ్లీ సమావేశం జరిగినది. ఈ సమావేశముకు అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ ఎస్.మునిగంగిరెడ్డి అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథి గా బిజెపి జిల్లా అధ్యక్షులు కె. జగదీశ్వర్ నాయుడు, జిల్లా ఇన్చార్జ్ ఆర్. విశ్వనాథ్ పాల్గొని మార్గదర్శం చేశారు. కె. జగదీశ్వర్ నాయుడు మాట్లాడుతూ ఎన్డిఏ కూటమి రాష్ట్రంలో, దేశంలో గెలిపించిన ప్రజలు అందరికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఇన్చార్జి జి.ఆర్ విశ్వనాథ్ మాట్లాడుతూ ప్రతి బిజెపి నాయకులు ఎన్డీఏ కూటమి నాయకులతో సఖ్యతగా ఉండి ప్రజా సమస్యలు తెలుసుకుని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. వెంకటమునీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుబ్రహ్మణ్యం యాదవ్, గాలి పుష్పలత, జిల్లా ఉపాధ్యక్షులు హరినాధ రెడ్డి, శ్రీధర్ బాబు, మండల అధ్యక్షులు దొరస్వామి, బ్రహ్మం, శంకర్ రెడ్డి, వెంకట శివారెడ్డి, నవీన్, లక్ష్మీదేవి, నరేష్ నాయుడు, కృష్ణమూర్తి, తిలక్ యాదవ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రగిరి ఎంఎల్ఏ పులివర్తి నాని పర్యటన వివరాలు.

విశాలాంధ్ర - చంద్రగిరి: ఎన్టీఆర్ భరోసా పింఛన్లను జులై 1వ తేదీన ఉదయం 6 గంటల నుండి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చేతుల మీదుగా పంపిణీ జరుగుతుందని తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పర్యటన వివరాలను వారు తెలియజేశారు. తిరుపతి రూరల్ మండలం ఓటేరి పంచాయితీ అంబేద్కర్ విగ్రహం వద్ద ఉదయం 06 గంటలకు ఉదయం 07 గంటలకు తమ్మలగుంట, గ్రామ సచివాలయం, ఉదయం 8:30 గంటలకు చంద్రగిరి మండలం, అక్కగార్ల కాలనీ,ఉదయం 10:30 గంటలకు చంద్రగిరి మండలం, ఏ.రంగంపేట సచివాలయం,ఉదయం 11:30 గంటలకు యర్రావారి పాలెం, ఉదయ మాణిక్యం పంచాయతీమధ్యాహ్నం 12 : 30 గంటలకు చిన్నగొట్టిగల్లు మండలం, కోటకింద పల్లి, మధ్యాహ్నం 02: 30 గంటలకు పాకాల మండలం, వల్లివేడు పంచాయతీ, లో ఎమ్మెల్యే పులివర్తి నాని చేతుల మీదుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేయనున్నట్లు వారు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో తమ నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు1వ తేదీ ఉదయం 6 గంటలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ ప్రారంభిస్తామని పులివర్తి నాని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చడమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని మేనిఫెస్టోలో చెప్పినట్లు పింఛన్ ను ఒకేసారి రూ.వెయ్యి పెంచిన ఘనత తమ పార్టీకి దక్కిందన్నారు.ఎన్టీఆర్ భరోసా పింఛన్లను జులై 1వ తేదీన ఉదయం 6 గంటలకు తిరుపతి రూరల్ మండలం ఓటేరు నుంచి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చేతుల మీదుగా కార్యక్రమం ప్రారంభం అవుతుంది. ఇకనుండి నుండి పెన్షనర్ల ఇంటి వద్దే సచివాలయ సిబ్బంది, ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా లబ్ధిదారుల ఇంటి వద్దనే పింఛన్ పంపిణీ చేయాలని పులివర్తి నాని అధికారులకు తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ జూలై 1 న 4 వేలకు పెంచిన పింఛన్ మొత్తాన్ని ఏప్రిల్, మే, జూన్ లకు పెరిగిన రూ. 1000 రూపాయల చొప్పున కలిపి ప్రతి పింఛన్ దారుకు మొత్తంగా రూ.7 వేల పింఛన్ ల మొత్తాన్ని జూలై 1వ తేదీన సచివాలయ ఉద్యోగులతో లబ్ధిదారుల ఇంటివద్దనే

అందించడం జరుగుతుందని పులివర్తి ఆయన పేర్కొన్నారు. అదే రోజు పింఛన్ల పంపిణీని పూర్తి చేయాలన్నారు. ఏమైనా మిగిలిపోయినచో మరుసటి రోజున తప్పక పూర్తి చేయాలనీ సూచించారు. ఈ సందర్భంగా పింఛనుదారులు జులై మొదటి రెండవ తారీఖులలో తప్పక అందుబాటులో వారి ఇంటి వద్ద అందుబాటులో ఉండాలని కోరారు. సామాజిక భద్రత పింఛను కొరకు ఎవ్వరూ కూడా పంచాయితీ కార్యాలయానికి వ్యయ ప్రయాసలకోర్చి రావాల్సిన అవసరం లేదని, లబ్ధిదారుల ఇంటి వద్దకే సచివాలయ సిబ్బంది, ప్రభుత్వ ఉద్యోగులు వచ్చి పంపిణీ చేస్తారని పులివర్తి నాని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

ముక్కంటి ఆలయంలో దళారుల నియంత్రణ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: సమాజంలోని అన్ని వర్గాల వారికి భయం, భక్తి అనేది ఉంటుందని... ఉండాలని అందరూ అంటూ ఉంటారు. అయితే శ్రీకాళహస్తీశ్వర ఆలయ అధికారులకు, సిబ్బందికి మాత్రం భయం, భక్తి రెండూ లేవు. గత ఐదేళ్లపాటు అవినీతి... అక్రమాలు... దొంగ బిల్లులు.. దోపిడీలు.. దళారులు.. దందాలు... అక్రమ వ్యాపారాలు.. దాడులు.. దౌర్జన్యాలు అన్నీ జరిగాయి. రాష్ట్రంలో ప్రభుత్వం మారింది. స్థానికంగా కూడా నాయకత్వం మారింది. దళారులను పూర్తిగా నియంత్రించాలని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఈవో నాగేశ్వరరావుకు సూచించారు. ఆయన ఈ సూచన చేసి ఇప్పటికి 25 రోజులు అయింది. అయితే దళారులు ఇంకా కొనసాగుతూనే ఉన్నారు. అక్కడక్కడ వసూళ్లు జరుగుతున్నాయనే ఆరోపణలు కూడా ఉన్నాయి. దళారీ వ్యవస్థను నిర్మూలించడానికి 25 రోజుల సమయం సరిపోలేదా.. ? అనే అనుమానాలు కలుగుతున్నాయి. ఎస్పీఎఫ్, హోం గార్డులు, సెక్యూరిటీ సిబ్బంది, ఆలయ అధికారులు, సిబ్బందికి అందరికి దళారులతో అవినాభావ సంబంధాలున్నాయి. గత ధర్మకర్తల మండలిలోని ఒక సభ్యుడి సోదరుడు ఇప్పటికీ దళారిగానే హవా సాగిస్తున్నాడు. ప్రధాన ద్వారం అయిన కంచు గడపల వద్ద భద్రతా సిబ్బంది, ఆలయ అధికారులు, సిబ్బంది అందరూ ఉంటారు. అయినా దళారులు దర్జాగా ఆలయంలోకి వెళుతున్నారు.. వస్తున్నారు... వసూలు చేసుకుంటున్నారు. ఒక దళారీ వ్యవస్థనే నిర్మూలించలేని అధికారులు, సిబ్బంది అన్యాయాలను, అక్రమాలను ఏ విధంగా నిర్మూలిస్తారో వారికే తెలియాలి. గత ఐదేళ్లు తమ వారికి ఆలయంలో చిన్న ఇబ్బంది కలిగితే అప్పటికప్పుడే ఫోన్లు.. బెదిరింపులు...దౌర్జన్యాలు జరిగిపోయేవి. అయితే ప్రస్తుత ఎమ్మెల్యే 25 రోజులకు ముందు చెప్పిన మాట ఇప్పటికీ అమలు కాలేదంటే...? పరిస్థితి ఏ విధంగా ఉందో... అధికారులు, సిబ్బంది ఏవిధంగా వ్యవహరిస్తున్నారో... పరిపాలన ఏ విధంగా సాగుతుందో అర్థం చేసుకోవచ్చు. ఈవో నాగేశ్వరావు ఆదివారం ఉద్యోగ విరమణ చేశారు. ఆయన ఆధ్వర్యంలోని సిబ్బంది దళారులను పూర్తిస్థాయిలో నివారించలేకపోయారు. నాయకత్వం మెతక వైఖరి కారణమా.. ? మరి దీనికి బాధ్యులెవరు పరమేశా...? కొత్త ఈవో అయినా దళారులపై దృష్టి పెట్టాల్సి ఉంది.

ప్రజా సమస్యలు ఆలకించిన ఎమ్మెల్యే

నగరంలో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మార్నింగ్ వాక్

విశాలాంధ్ర -చిత్తూరు : చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ నగర వీధుల్లో పర్యటించి ప్రజలతో మమేకమై,వారి సమస్యలను ఆలకించారు. ప్రజా సమస్యలను అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి పరిష్కరించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం ఎమ్మెల్యే, కమిషనర్ అరుణ, నగరపాలక అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి 31, 32 వార్డుల పరిధిలో క్షేత్ర పర్యటన నిర్వహించారు. ఆర్టీసీ డిపో రోడ్డు, బి క్రాస్, టెలిఫోన్ కాలనీలో మురుగునీటి కాలువలను పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మురుగునీటి కాలువల్లో పూడిక పూర్తిస్థాయి తొలగించాలని, ప్రజలు ఫిర్యాదు చేసిన ప్రాంతాల్లో కాలువల వెడల్పు, మరమ్మతులు పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అనంతరం ఈ-క్రాస్ లో 32వ వార్డు సచివాలయాన్ని తనిఖీ చేశారు. సచివాలయ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎఫ్ క్రాస్, వినాయకుని గుడి వీధి, రాంనగర్, రాంనగర్ ఎక్స్టెన్షన్ ప్రాంతాల్లో పర్యటించారు. మురుగునీటి కాలువల్లో లెవలింగ్ అడ్జస్ట్ చేయడం ద్వారా మురుగు నీరు నిలవకుండా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాడైన కల్వర్టులను మరమ్మతు చేయాలని ఆదేశించారు. స్థానిక ప్రజలతో మాట్లాడుతూ.వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యలను నిర్దీత సమయంలో పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ రామకృష్ణుడు, ఆర్వో గోపాలకృష్ణ వర్మ, డీడీ రమణ, శానిటరీ ఇన్స్పెక్టర్ చిన్నయ్య, వార్డు కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

శ్రీవారి సేవలో మంత్రి

కొలుసు పార్థసారథి

విశాలాంధ్ర-తిరుమల: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి ఆదివారం ఉదయం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. శ్రీవారి ఆలయం చేరుకున్న మంత్రివర్యులకు ఆలయ ధ్వజ స్థంభానికి మొక్కిన అనంతరం శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం రంగనాయక మండపం నందు మంత్రివర్యులకు వేద పండితులు ఆశీర్వచనం పలికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వం హయంలో రాష్ట్రం ఎదుర్కొన్న కష్ట నష్టాల నుండి గట్టెంకించి రాష్ట్ర ప్రజలకు, రైతులకు, మహిళలకు మంచి భవిష్యత్తు ఇవ్వడానికి మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. గత ప్రభుత్వంలో కొన్ని అవకతవక నిర్ణయాలతో, దూరాలోచలన లేకుండా చేసిన ఏకపక్ష నిర్ణయాలతో రాష్ట్రం అన్ని రంగాలలో వెనకబడి ఉందని నూతన ప్రభుత్వం ఏర్పాటుతో రాష్ట్రాన్ని పారిశ్రామికంగా, వ్యవసాయపరంగా, ఉపాధి పరంగా అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తున్నామని ఇందుకు అవసరమైన అనుగ్రహం, ఆశీస్సులు ఉండాలని వేంకటేశ్వర స్వామి వారిని ఈ సందర్భంగా కోరుకున్నానని తెలిపారు.అదే విధంగాఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి తన మొదటి సంతకం చేశారని ఆ హామీలలో భాగంగా రేపటి రోజున ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను రూ.4000/- ను, వికలాంగుల పెన్షన్ ను రూ.15,000/- అదే విధంగా తదితర పెన్షన్లను మొత్తం 65 లక్షల మందికి రూ.4500 కోట్లు లబ్ధిని ప్రజలందరికీ తమ ఇంటి వద్దకే వెళ్లి ఇచ్చే కార్యక్రమం రేపటి జూలై 1 వ రోజున ఇవ్వనున్నామని తెలిపారు. ఎన్నికల హామీలను నెరవేరుస్తూ ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న మన ముఖ్యమంత్రిని , రాష్ట్ర ప్రభుత్వాన్ని, ప్రజలను ఆశీర్వదించాలని ఆ శ్రీవారిని ప్రార్థించానని అన్నారు.

తోతాపురి మామిడికి గిట్టుబాటు ధర నిర్ణయం:కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు : జిల్లాలో సోమవారం నుంచి జూలై 3 వ తేదీ వరకు తోతాపురి మామిడి గిట్టుబాటు ధర కిలో కి రూ.24 లకు తగ్గకుండా ఉంటుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు.ఆదివారం సాయంత్రం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో తోతాపురి మామిడి ధరల నియంత్రణపై రైతులతో పండ్ల గుజ్జు పరిశ్రమల యజమానులతో సంయుక్త సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.జిల్లా లో తోతాపురి మామిడికి గతం లో రూ. 30 గిట్టుబాటు ధర నిర్ణయించడం జరిగిందని,ఈ విషయంలో ఎదురు అయిన సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టడం లో భాగంగా రైతులు పండ్ల గుజ్జు పరిశ్రమ యజమానులతో సంయుక్తంగా సమావేశం నిర్వహించి అందరి అభిప్రాయాలను తీసుకున్న అనంతరం అందర్నీ ఒప్పించి జూలై 1 వ తేదీ నుండి జూలై 3 వ తేదీ వరకు మామిడి గిట్టుబాటు ధర కిలో కి రూ.24 లకు తగ్గకుండా,ఉండేలా నిర్ణయించడం జరిగిందని దీన్ని అందరూ పండ్ల గుజ్జు పరిశ్రమల యజమానులు అమలు చేయడం జరుగుతుందన్నారు..జూలై 3 వ తేదీ వరకు అనగా బుధవారం వరకు ఈ ధర అమలు లో ఉంటుందని,బుధవారం సాయంత్రం మరొకసారి రైతులు పండ్ల గుజ్జు పరిశ్రమ యజమాను లతో సంయుక్త సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు.రైతులు వారి పంటను నేరుగా పండ్ల గుజ్జు పరిశ్రమల వద్దకు తీసుకొని వెళ్లాలన్నారు.పంట అంతా ఒకేసారి కోయకుండా విడతల వారీగా పంటను కోయాలని రైతులకు కలెక్టర్ సూచించారు..ఈ విషయం లో రైతులు, పండ్ల గుజ్జు పరిశ్రమల యజమానులు సమన్వయంతో కలిసి పనిచేయాలన్నారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్ రెడ్డి, పండ్ల గుజ్జు పరిశ్రమల యజమానులు పలువురు రేపు సంఘం నాయకులు పాల్గొన్నారు.

మీకోసం - ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక : కమిషనర్

విశాలాంధ్ర-తిరుపతి: జూలై 1వ తేది సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో "మీకోసం-ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని ఉ.10 గం.ల నుండి మ.1 గం.వరకు నిర్వహించనున్నట్లు, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇకపై ప్రతి సోమవారం సదరు మీకోసం - ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించబడుతుందని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ ఐఏఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈవోగా ఎన్వీఎస్ఎన్ మూర్తి బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయ కార్యనిర్వహణాధికారిగా ఎన్వీఎస్ఎన్ మూర్తి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఈవోగా పని చేస్తున్న ఎస్వీ నాగేశ్వరరావు ఉద్యోగ విరమణ చేశారు. ఈ నేపథ్యంలో తిరుపతి రీజనల్ జాయింట్ కమిషనరుగా పని చేస్తున్న ఎన్వీఎస్ఎన్ మూర్తికి ముక్కంటి ఆలయ ఈవోగా పూర్తి అదనపు బాధ్యతలు ఇస్తూ దేవదాయశాఖ కమిషనరు సత్యనారాయణ శనివారం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ ఉత్తర్వుల మేరకు ఎన్వీఎస్ఎన్ మూర్తి బాధ్యతలు స్వీకరించారు. ఎస్వీ నాగేశ్వరరావు ఈయనకు బాధ్యతలు అప్పగించారు. అనంతరం నూతన ఈవో ఎన్వీఎస్ ఎన్ మూర్తి, పూర్వపు ఈవో ఎస్వీ నాగేశ్వరరావు కలసి శ్రీకాళహస్తీశ్వరస్వామిని దర్శించుకున్నారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో ఏకాంబరం, అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున్ ప్రసాద్, ఏఈవో సతీష్ మాలిక్, టెంపుల్ సూపరింటెండెంటు, సీఎస్వో నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరిబాబు యాదవ్, పీఆర్వో నాగభూషణ నాయక్, రవి, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో చిత్తూరు, తిరుపతి జిల్లాలో
దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను.
ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.
పనిచేయవలసిన మండలాలు :
తిరుపతి సిటీ, వడమాలపేట, నగరి, నాగలాపురం, గూడూరు, దక్కిలి,
రామచంద్రాపురం, పులిచెర్ల, రొంపిచెర్ల, ఎర్రవారిపాలెం, సదుం, యాదమరి,
బంగారుపాలెం, ఐరాల, పూతలపట్టు, శాంతిపురం, గుడుపల్లె
గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి
సంప్రదించవలసిన నెంబరు: 9490952134